మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 281 విశాఖపట్నం, 30 ఆగస్టు 2022 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## ఫార్మా రంగానికి విశేషమైన చేయూత: మాండవీయ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తడి-పొడి చెత్తను ప్రతీ రోజూ డోర్ టు డోర్ పక్కగా సేకరించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం క్షేత్ర స్థాయి పర్యటనలో 3వ జోన్, 17 వ వార్డు పరిధిలోని ఇందిరా నగర్, ఉషోదయా జంక్షన్ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ గేదల లావణ్యతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డోర్ టు డోర్ చెత్త పక్కగా ప్రతీ రోజూ సేకరించాలని అధికారులను ఆదేశించారు. వార్డులో అక్కడక్కడ వ్యర్థాలు అధికంగా కనిపిస్తుండడం గమనించి సచివాలయ శానిటరీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఉషోదయ జంక్షన్ లో పూల వ్యాపారులు రోడ్డును ఆక్రమించి బయట వ్యాపారాలు చేసున్నారని, ఆక్రమణలన్నీ తొలగించాలని ఆదేశించారు. వార్డులో వినాయక చవితి సందర్భంగా రోడ్లను తవ్వకుండా పర్యవేక్షించాలని, ప్రతీ వినాయక మండపానికి అనుమతులు వుండాలని కార్యదర్శులను ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక మండపాలు, ఇళ్ళలో పూజలు జరిపే వారు మట్టి ప్రతిమలనే వాడాలని సూచించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, పర్యవేక్షక ఇంజినీరు కృష్ణా రావు, ఎసిపి వెంకటేశ్వర రావు, ఎఎంఓహెచ్ డాక్టర్ సునీల్, కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివస రావు, ఇతర జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విభజన వల్ల తీవ్రంగా నష్టపోయాం



**అమరావతి:** సెప్టెంబర్3వ తేదీన తిరువనంతపురంలో జరుగనున్న దక్షిణాది రాష్ట్రాల మండలి సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో సోమవారం సమావేశం జరిగింది. క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి విద్యుత్, భూగర్భ గనులు, అటవీ పర్యావరణ శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్థిక, ప్రణాళిక, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, సీఎస్ సమీర్ శర్మ, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య తదితరులు హాజరయ్యారు. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాల మండలి సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు.

రాష్ట్ర విభజన జరిగి 8 ఏళ్లు అయినా కూడా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, దీన్ని జోనల్ కమిటీ సమావేశంలో ప్రస్తావిస్తూ, వీటి పరిష్కారంకోసం సమావేశంలో దృష్టిపెట్టాలని సీఎం జగన్ సూచించారు. పరిష్కారాలను సూచించే వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిందిగా కోరాలన్న సీఎం.. ఆ వ్యవస్థ కేవలం పరిష్కారాలను చూపించడమే కాకుండా తీసుకున్న నిర్ణయాలను

(మిగతా 2లో)

## కాంగ్రెస్‌లో చేరడం కంటే బావిలో దూకడం మేలు



కేంద్ర రహదారులశాఖ మంత్రి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత నితిన్ గడ్కరీ తన మనసులో ఏదీ ఉంచుకోరు. ఏదైనావున్నా సూటిగా చెప్పేస్తుంటారు. అవకాశం దొరికినప్పుడల్లా తన అనుభవాలను ఇతరులతోను, మీడియాతోను పంచుకుం టుంటారు. తాజాగా నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక పాత విషయాన్ని పంచుకున్నారు. తన స్నేహితుడు ఒకరు కాంగ్రెస్ పార్టీలో చేరాలంటూ సలహా ఇచ్చారని వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరడం కంటే బావిలో దూకడం మంచిదని చెప్పానని, ఆ పార్టీ సిద్ధాంతాలు తనకు నచ్చవని నితిన్ వెల్లడించారు. తనకు సలహా ఇచ్చిన స్నేహితుడి పేరు శ్రీకాంత్ జిచ్కార్ అని చెప్పారు. ఎవరినీ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకొని వదిలేయకూడదని,

(మిగతా 2లో)

## ఫార్మా రంగానికి విశేషమైన చేయూత: మాండవీయ



**విజయవాడ, (పీఐబీ):** సోమవారం ఢిల్లీలో జరిగిన నేషనల్ ఫార్మాస్యూ టికల్ ప్రైసింగ్ అథారిటీ రజతోత్సవ వేడుకల్లో కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పాల్గొన్నారు. కేంద్ర రసాయన, ఎరువులు, పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి భగవంత్ ఖూబా కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ప్రసం గించిన డాక్టర్ మాండవీయ నేషనల్ ఫార్మా స్యూటి కల్ ప్రైసింగ్ అథారిటీ నియంత్రణ వ్యవస్థగా మాత్రమే కాకుండా వ్యవహా రాలు సులభంగా జరిగే వ్యవస్థగా పనిచేస్తున్నదని అన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రజలకు నాణ్యమైన ఔషధాలు సకాలంలో, సరసమైన ధరలకు లభించేలా నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ కృషి చేస్తున్నదని మంది ప్రశంసించారు.

భారతీయ పరిశ్రమలు నిరంతరం నాణ్యమైన ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తున్నాయని కేంద్ర మంత్రి అన్నారు. వాణిజ్య ప్రయోజనాల కోసం మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యం మరియు సంక్షేమం లక్ష్యంతో ఔషదాలు ఉత్పత్తి చేయాలని, వినూత్న పరిశోధనలను చేపట్టాలని డాక్టర్ మాండవీయ సూచించారు.

భారత ఔషధ ఉత్పత్తి సంస్థలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని డాక్టర్ మాండవీయ హామీ ఇచ్చారు. ఫార్మా రంగ అవసరాలను దృష్టిలో ఉంచు కుని ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తున్న పిఎల్ఐ 1, పిఎల్ఐ 2 పథకాలను ఈ సందర్భంగా డాక్టర్ మాండవీయ ప్రస్తావించారు. ప్రభుత్వ పథకాల వల్ల కీలకమైన ఏపిఐల స్వదేశీ తయారీ ప్రారంభమైందని మంత్రి పేర్కొన్నారు. . కోవిడ్ సంక్షోభ సమయంలో భారతీయ ఫార్మా కంపెనీల నుంచి ప్రభుత్వానికి అందిన సానుకూల సహకారాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సంర క్షణ అందించడంలో ప్రభుత్వం మరియు పరిశ్ర మల మధ్య సహకారం మరియు సహకారం అవసరమని అన్నారు.

గత 25 సంవత్సరాలుగా దేశానికి మరియు ఫార్మా రంగానికి నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ అందిస్తున్న సేవలను భగవంత్ ఖూబా ప్రశంసించారు. "పరిశ్రమ ప్రయోజనాలకు హాని కలగకుండా సరసమైన మందులు లభించేలా నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ కృషి చేస్తుంది " అని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు ప్రారంభించిన రెండు అప్లికేషన్‌లతో

(మిగతా 2లో)

## స్పందన అర్జీలు పునరావృతం కారాదు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమంలో వచ్చే వినతులపై శాఖాధిపతులు తక్షణమే స్పందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలియజేసి వాటిని పరిష్కరించుకునేందుకై చక్కని వేదిక స్పందన కార్యక్రమమని అన్నారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం మరియు పలు విషయాల పై జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు స్పందనలో వచ్చిన దరఖాస్తులు వాటి పరిష్కారము , పెండెన్సీ పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో అలక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. . స్పందన అర్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ రీ-ఓపెన్ కాకూడదని, కాలపరిమితిలోగా దరఖాస్తులన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ధరఖాస్తుదారుడు ఫిర్యాదు చేసిన తరువాత సంబంధిత అధికారి సమస్య పరిష్కరించి ఆమోద పత్రంతో దిగిన ఫొటోను విభాగాధిపతులు స్పందన పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు.

వైయస్ఆర్ చేయూత పథకం కార్యక్రమం సెప్టంబరులో జరగనుందని, దానికి అవసరమైన ఏర్పాట్లు గావించి పెండింగులో ఉన్న అప్లికేషన్లు వెంటనే ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని జి.వి.యం.సి అధికారులకు ఆదేశించారు.

రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకొని ఇంకా ప్రొబేషన్ పూర్తి కాని సచివాలయం ఉద్యోగులకు వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వము ఇచ్చిన కొత్త సవరణ ప్రకారంగా సచివాలయం ఉద్యోగులకు జీతాలు అందుతున్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఏఎన్ఎం లు, మహిళా పోలీసులు , ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ లు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో తరుచూ తనిఖీలు నిర్వహించాలన్నారు.

**నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ పోస్టర్ ఆవిష్కరణ:** "నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ" పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున

(మిగతా 2లో)

## ఢిల్లీ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది



**న్యూఢిల్లీ:** బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీ మధ్య రాజకీయ విబేధాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఢిల్లీ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆ రాష్ట్ర సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోపిస్తున్నారు. ఈక్రమంలో సోమవారం ఢిల్లీ అసెంబ్లీ సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా సొంత ప్రభుత్వంపైనే సీఎం కేజ్రీవాల్ విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు.ఆపరేషన్ లోటస్, లిక్కర్ కుంభకోణంపై సభలో అధికార ఆప్, ప్రతిపక్ష బీజేపీ సభ్యుల పరస్పర నిందారోపణలు, నినాదాలతో మారుమోగింది. అయితే ప్రభుత్వంపై వస్తున్న అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకే ఆప్ విశ్వాస తీర్మానం పెట్టిందని సభలో బీజేపీ ఎమ్మెల్యేలు విమర్శించారు. అసెంబ్లీలో ఆప్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో సభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో బీజేపీ సభ్యులను బలవంతంగా సభ నుంచి బయటకు పంపించారు. విశ్వాస తీర్మాణాన్ని ప్రవేశ పెట్టిన సందర్భంగా సీఎం కేజ్రీవాల్ మాట్లాడుతూ.. ప్రతిపక్ష బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సభలో బీజేపీ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరును ఖండించారు. బీజేపీ ఎమ్మెల్యేలు విషయాలు చర్చకు రాకుండా.. రచ్చ చేయాలనే ఉద్దేశంతోనే సభకు వస్తున్నారని ఆరోపించారు. ఆప్‌ను వీడి బీజేపీలో చేరితే ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 20 కోట్లు ఆఫర్ చేసిందని మండిపడ్డారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు నిజాయితీ పరులని, ఒక్క ఎమ్మెల్యే కూడా అమ్ముడుపోలేదని స్పష్టం చేశారు. ఢిల్లీలో బీజేపీ ఆపరేషన్ కమలం విఫలమైందని రుజువు చేసేందుకే సభలో విశ్వాస తీర్మానం పెట్టినట్లు తెలిపారు. చాలా రాష్ట్రాల్లోని ప్రభుత్వాలను బీజేపీ పడగొట్టిందని.. ఢిల్లీలోని అలాంటి ప్రయత్రాలు చేసిందని విమర్శించారు. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీలో ఆప్‌కు 62 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు.

## తెలుగు భాష గౌరవాన్ని కాపాడుతాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దేశ భాషలందు తెలుగు లెస్స అన్నాడో మహాకవి తెలుగు భాష తీయదనం, గొప్పతనం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగు భాష గౌరవాన్ని, రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కాపాడుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పునరుద్ఘాటించారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుభాషా దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి తెలుగు భాషను విస్మరిస్తోందని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఖండించారు. విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఉద్దేశంతోనే అంగ్లభాషలో బోధనను ప్రవేశ పెట్టామని ఆయన స్పష్టం చేశారు. దీనిని కూడా ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాషపై ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి అపారమైన గౌరవం ఉందని ఆయన నొక్కివక్కాణించారు.

**క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం**

ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని దేశవ్యాప్తంగా అంతర్జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడా వేడుకలను మంత్రి అమర్నాథ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వైయస్సార్ క్రీడా ప్రోగ్రాం కింద 9.5 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందని మంత్రి తెలిపారు. జాతీయ అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి గౌరవిస్తోందని ఆయన గుర్తు చేశారు. స్థానిక క్రీడాకారులకు మరింత శిక్షణ ఇచ్చి వారు జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని విజయం సాధించే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు కోచ్‌ల మీద ఉందని మంత్రి అమర్నాథ్ అన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ మాట్లాడుతూ జిల్లా పాఠశాలలో క్రీడాకారులకు ప్రభుత్వ తరపున మరింత ప్రోత్సాహం ఉంటుందని తెలియజేశారు..వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారిని, వారికి శిక్షణ ఇచ్చి వారిని మంత్రి అమర్నాథ్ ఘనంగా సత్కరించారు. అలాగే క్రీడాకారులను మంత్రి అమర్నాథ్ పరిచయం చేసుకున్నారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ను మంత్రి అమర్నాథ్ తిలకించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ బిశెట్టి వరాహ సత్యవతి, 82 వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, జిల్లా అధికార

(మిగతా 2లో)

## ఉక్కు నగరంలో వైభవంగా జాతీయ స్పోర్ట్స్ దినోత్సవం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా, భారత హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సోమవారం ఆర్ఐఎన్ఎల్ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ క్విజ్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లోని ఉక్కు క్లబ్ మల్టీపర్పస్ హాలులో నిర్వహించబడింది.

ఎఫ్.కె. లక్రా సీజీఎం (టిఎ, లా & కాంట్రాక్ట్‌లు) ఎం.ఎస్. కుమార్ జీఎం (క్రీడలు) వై.చంద్రశేఖర్ జీఎం & హెచ్ఓడి (టౌన్ ఎడ్మిన్) మరియు ఆర్.పి. శర్మ జీఎం (సిసి) ఐ/సి సమక్షంలో జి. గాంధీ చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్-కార్ప్. సర్వీసెస్) ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. . హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

క్విజ్ మాస్టర్‌గా ఉన్న జె. రాహుల్ డిజిఎం (హెచ్ఆర్‌డి) టెక్స్ట్ మరియు విజువల్ రౌండ్‌లతో కూడిన స్పోర్ట్స్ క్విజ్‌ను ఆసక్తికరంగా నిర్వహించారు. ఈ నాటి కార్యక్రమానికి జిఎం (క్రీడలు) ఎం.ఎస్. కుమార్ స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా జి. గాంధీ మాట్లాడుతూ, ఆజాదీ కా అమృత్

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

### ఫార్మా రంగానికి విశేషమైన చేయూత: మాండవీయ

రాబోయే సంవత్సరాల్లో నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ తన పనిని మరింత సాఫీగా మరియు సమర్థవంతంగా కొనసాగించగలదని ఆయన తన ఆశావాదాన్ని కూడా వ్యక్తం చేశారు. రజతోత్సవ వేడుకల్లో భాగంగా ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ 2.0 (IPDMS 2.0) మరియు ఫార్మా సాహి దామ్ 2.0 యాప్‌ను ప్రారంభించారు.

సమీకృత ప్రతిస్పందన క్లౌడ్ ఆధారిత అప్లికేషన్ గా పనిచేసే IPDMS 2.0 ని సెంటర్ ఫర్ అడ్వాన్స్ కంప్యూటింగ్ (C-DAC) సాంకేతిక సహకారం తో నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ అభివృద్ధి చేసింది. డ్రగ్ ప్రైస్ కంట్రోల్ ఆర్డర్ (%ఖూజూ%), 2013 కింద తప్పనిసరి చేసిన వివిధ ఫారమ్‌ల సమర్పణలకు ఏక గవాక్ష విధానాన్ని అందుబాటులోకి తెచ్చి సులభతర వ్యాపార నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ లక్ష్య సాధన కోసం IPDMS 2.0 ని అభివృద్ధి చేయడం జరిగింది. నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీలో కాగిత రహిత పాలన జరిగేలా IPDMS 2.0 సహకరిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ తో సంబంధిత వర్గాలు అనుసంధానం అయ్యే అంశాన్ని సులభతరం చేస్తుంది.

నవీకరించిన ఫార్మా సాహి దామ్ 2.0 యాప్ స్పీచ్ రికగ్నిషన్ వంటి సౌకర్యాలు కలిగి ఉం టుంది. హిందీ మరియు ఆంగ్లంలో యాప్ అందు బాటులో ఉంటుంది. షేర్ బటన్ మరియు బుక్ మార్కింగ్ సౌకర్యాలను కూడా దీనిలో కల్పించారు. వినియోగదారుల ఫిర్యాదుల నిర్వహణ మాడ్యూల్ ద్వారా వినియోగదారు ఫిర్యాదులను ప్రారంభించే సదుపాయాన్ని కూడా యాప్ కలిగి ఉంది. యాప్ iOS మరియు Android వెర్షన్‌లలో అందుబాటులో ఉంటుంది.

' యాన్ ఓవర్‌వ్యూ ఆఫ్ డ్రగ్ ప్రైసింగ్ ఏ NPPA 25 ఇయర్ ఒడిస్సీ' అనే శీర్షికతో ఒక పుస్తకాన్ని విడుదల చేశారు. 25 సంవత్సరాల నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ సాధించిన విజయాలు, అమలు చేసిన చర్యలు, ధరల నియంత్రణకు అమలు చేసిన ప్రత్యేక చర్యలు, దేశంలో ఔషధ నియంత్రణ వ్యవస్థ యొక్క పరిణామం తదితర అంశాలను దీనిలో పొందుపరిచారు. ఎన్‌పిపిఎ ఛైర్మన్ శ్రీ కమలేష్ పంత్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మాస్యూటికల్స్ విభాగం కార్యదర్శి శ్రీమతి ఎస్ అపర్ణ, ఎన్‌పిపిఎ మెంబర్ సెక్రటరీ డాక్టర్ వినోద్ కొత్వాల్ పాల్గొన్నారు. ఫార్మాస్యూటికల్ మరియు మెడ్‌టెక్ పరికరాల పరిశ్రమ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైస్ మానిటరింగ్ మరియు రిసోర్స్ యూనిట్లు, సివిల్ సొసైటీ, పేషెంట్ అడ్వకేసీ గ్రూపులు, ఫార్మాస్యూటికల్ పరిశోధన, విద్యా సంస్థల ప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. .

### విభజన వల్ల తీవ్రంగా నష్టపోయాం

అమలుచేసేదిగా ఉండాలంటూ గట్టిగా డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. విభజన వల్ల రాష్ట్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిందని, హైదరాబాద్ లాంటి నగరాన్ని కోల్పోయిందని, ఇప్పుడు విభజన సమస్యలు పరిష్కారంలో ఆలస్యం అవుతున్నకొద్దీ... రాష్ట్రానికి తీవ్రంగా నష్టమే జరుగుతోందని ఈ సందర్భంగా సీఎం జగన్ తెలిపారు. అందుకే వీటి పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిందిగా సమావేశంలో గట్టిగా ఒత్తిడి తీసుకురావాలని, పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడానికి తగిన నిధులు విడుదల చేసే అంశాన్నికూడా అజెండాలో ఉంచాలని సీఎం జగన్ పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల మండలి సమావేశానికి రాష్ట్రం నుంచి ఆర్థిక శాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం హాజరు కానున్నట్లు సీఎం జగన్ స్పష్టం చేశారు.

### కాంగ్రెస్‌లో చేరడం కంటే బావిలో దూకడం మేలు

అటువంటి పరిస్థితి రేపు మనకు కూడా ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు. మనం ఒకరి చేతిని పట్టుకున్నామంటే దానిని ఎప్పటికీ వదలకూడదు అనేదే అర్థమని వివరించారు.

బీజేపీకి చెందిన పార్లమెంటరీ బోర్డు నుంచి గడ్కరీని తొలగించిన తర్వాత ఆయన చేస్తున్న వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. ఇప్పటివరకు బోర్డులో ఏడుగురు సభ్యులు ఉండగా ఆ సంఖ్య 11కు పెరిగింది. రానున్న కాలంలో నరేంద్రమోడీ తర్వాత ప్రధానమంత్రి పదవికి నితిన్ గడ్కరీయే అర్హుడని, రేపటి ఎన్నికల్లో మెజారిటీ రాకపోతే విపక్షాలతోపాటు స్వపక్షంలోనే కొంతమంది మోడీకి మద్దతు పలికే అవకాశం ఉండదని, గడ్కరీవైపు మొగ్గుచూపుతారని, అందుకే ముందుగానే ఆయన్ను బోర్డు నుంచి సాగనంపారంటూ వార్తలు వచ్చాయి.

### స్పందన అర్జీలు పునరావృతం కారాదు

డిఎమ్ & హెచ్ ఓ, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 8,9 తేదీల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినములో భాగంగా విశాఖపట్నం జిల్లాలో గల 1 నుండి 19 సంవత్సరముల వయసు గల బాల బాలికలకు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, కళాశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన నిమిత్తము ఆల్బెండజోల్ మాత్రలను ఉచితముగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమం లో 240 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే.యస్.విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు భాష గౌరవాన్ని కాపాడుతాం

ప్రతినిధి మల్ల బుల్లిబాబు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలక రవి, మలసాల కిషోర్, కలగా గున్నయ్య నాయుడు, క్రీడ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### విశాఖ ఉక్కు కర్మాగారం లో వైభవంగా జాతీయ స్పోర్ట్స్ దినోత్సవం

మహోత్సవ్ ప్రాముఖ్యత మరియు ఆర్ఐఎన్ఎల్ చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. సమాజంలోని అన్ని వర్గాల కోసం అనేక క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా సంబంధిత అందరికీ మంచి శారీరక దృఢత్వాన్ని కల్పించేందుకు విశాఖ ఉక్కు కర్మాగారం యొక్క క్రీడా విభాగం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఇంటర్-స్కూల్ స్పోర్ట్స్ క్విజ్‌లో విజేతలుగా నిలచిన డి పాల్ స్కూల్ కు మాస్టర్ రోనాక్ సిద్ధిఖీ మరియు మాస్టర్ చైతన్య నరేష్ ప్రాతినిధ్యం వహించారు.

మాస్టర్ కె. దేవా మరియు ఆర్. అఫ్రీన్ ప్రాతినిధ్యం వహించిన కేంద్రీయ విద్యాలయ, స్టీల్ ప్లాంట్ రన్నరప్‌గా నిలవగా, ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన మాస్టర్ సోహమ్ స్వరూప్ బెహరా మరియు మాస్టర్ ప్రియాంషు ప్రతీక్ రౌత్ 3వ స్థానంలో నిలిచారు.

ఈ పోటీలో పది పాఠశాలలు పాల్గొన్నాయి, అవి (1) వివివి ఉక్కునగరం (2) వివివి, బిసి రోడ్ (3) సృష్టి వరల్డ్ స్కూల్ (4) డి పాల్ స్కూల్ (5)డిఎవిసి పబ్లిక్ స్కూల్ (6) అరబిందో ఆదర్శ పాఠశాల (7) ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (8) కేంద్రీయ విద్యాలయ, స్టీల్ ప్లాంట్ (9) శివ శివాని పబ్లిక్ స్కూల్ మరియు (10) లిటిల్ ఏంజెల్స్ స్కూల్. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ కె.హెచ్.ప్రకాష్ సిజిఎం (మెడికల్) హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.

స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ కలెక్టివ్ అమియా కుమార్ ఘడాయ్, ఎం.వి. మురళీ మోహన్, ఆర్. శ్రీధర్, ఎస్.జె. జార్జ్. కె. శ్రీనివాసరావు, హెచ్.జి. రామస్వామి, కె. కాశీ విశ్వేశ్వరరావు, డి.ఎల్.ఎస్. రాజు, వి.ఎస్.ఆర్. ఎ. గోపాలం, బి. సి. రౌత్ పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువలో ప్రభుత్వ సేవలు



**పార్వతీపురం మన్యం/ సాలూరు, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు చేరువలో ప్రభుత్వ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. సాలూరు మండలం మొఖాస మామిడి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సోమ వారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలన సాగుతోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు చేరువలోకి ప్రభుత్వ పాలన తెచ్చిన ఘనత ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డిదేనని ఆయన చెప్పారు. ప్రజలు ఏ అవసరానికైనా అందుబాటులోని సచివాలయానికి వెళ్లవచ్చని ఆయన అన్నారు. తమ సమస్యలు సచివాలయంలో సమర్పించవచ్చని, ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారి జాబిత సచివాలయంలో ప్రదర్శిస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల సమాచారం మొత్తం సచివాలయంలో లభ్యంగా ఉంటుందని, ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. సచివాలయం సిబ్బంది అందరూ మధ్యాహ్నం 3 గంటల నుండి అందుబాటులో ఉంటారని ప్రజలు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ఆయన వివరించారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుకు వ్యవసాయానికి అవసరమైన అన్ని సలహాలు, సూచనలు అందిస్తుందని చెప్పారు. సమీకృత లేబరేటరీలు ఏర్పాటు చేసి ఏ భూమిలో ఏ పంట వేయాలి వంటి విషయాలను తెలియజేయడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాలలో పంపిణీ చేస్తూ రైతులకు భరోసాగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. గడప గడపకు వెళ్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఒక్కో కుటుంబానికి అందిన సంక్షేమ పథకాలు, ఎంత మొత్తం ఆర్థిక సహాయం అందింది తెలియజేశారు. గ్రామానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రికి గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకపక్షంగా కాకినాడ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశాలు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో కౌన్సిల్ అజెండాలోని అంశాలను చర్చించకుండానే ఏకపక్ష నిర్ణయాలతో అధికార పార్టీ నాయకులు కార్పొరేషన్ నిధులను దోచుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు నిరసన చేపట్టారు. మేయర్ సమావేశంలోకి రాని కారణంగా తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లను కౌన్సిల్ సమావేశంలోకి అనుమతించక పోవటంపై పోలీసులకు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లకు మధ్య వివాదం చోటుచేసుకుంది.

కాకినాడ నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశాన్ని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వైసిపి ఫ్లోర్ లీడర్ ఛాంబర్ లో కూర్చుని తెలుగుదేశం మహిళా కార్పొరేటర్ల పై వైసిపి కార్పొరేటర్ల చేత రౌడీయిజం, అసభ్య పదజాలాలతో దౌర్జన్యం చేయించి మరి కౌన్సిల్ సమావేశపు ఎజెండాలను చర్చకు రానివ్వకుండా అన్ని అంశాలను ok, ok, అని ఆమోదింపచేయడం నిరంకుశత్వ చర్యని, మూడున్నర సంవత్సరాలుగా కాకినాడ నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఒక్క రూపాయి కూడా తీసుకురాలేని నిస్సహాయ స్థితిలో అధికార పాలకవర్గం ఉండి, కార్పొరేషన్ నిధులను వందల కోట్ల రూపాయలను తీర్మాలను తప్పుడు విధానంలో ఆమోదింపచేయడం, కొద్ది రోజులలో కౌన్సిల్ కాల వ్యవధి ముగుస్తున్న తరుణంలో రాబోయే సంవత్సరంన్నర కాలంలో ఆయన పదవిని కాపాడుకునేందుకు చరిత్రలో కనీవినీ ఎరుగని విధముగా కాకినాడ నగరపాలక సంస్థని దివాలా తీయించే విధంగా ఎమ్మెల్యే అనుచరులకు కోట్ల రూపాయలు చేకూర్చే విధంగా వారం కూడా వ్యవహరిస్తున్నారని, కనీసం కౌన్సిల్ సభ్యులు యొక్క హాజరు రిజిస్టర్ సంతకాలు కూడా కౌన్సిల్ సభ్యులు పెట్టకుండానే కౌన్సిల్ అజెండాలోని అన్ని అంశాలను మేయర్ ద్వారా నియంతృత్వ వైఖరితో ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఈ రోజున అన్ని తీర్మానాలను ఓకే చేసుకోవడం చాలా దారుణమని, మీడియా పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా వారిని బయటకు పంపుటకు హుక్కుమ్ జారీ చేసి చీకటి గదిలో ఒప్పందం చేసుకునే విధంగా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నారని, వైసిపి నిరంకుశ వైఖరికి ఎమ్మెల్యే చేస్తున్న అరాచకమని తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. కౌన్సిల్ సమావేశంలో అజెండాలోని మొదటి అంశంపై చర్చ జరగనివ్వకుండా ఎజెండాలోని అన్ని అంశాలు మరియు టేబుల్ ఎజెండాగా తీసుకొచ్చినటువంటి అన్ని అంశాలలొ అవకతవకలపై తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కాకినాడ పట్టణ ప్రజలు పన్నుల ద్వారా చెల్లించే నిధులను దోచుకునే ప్రక్రియలో ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకురాకుండా మేయర్ కు ఎటువంటి అధికారం లేకపోయినా ముందస్తు నోటిఫికేషన్లు చేసి వారి యొక్క కమిషన్ కోసం ప్రజా ప్రయోజనాలను తుంగలోకి తొక్కుతున్నారని మేయర్ పోడియం నందు ఎజెండా కాపీలను చించి నిరసన తెలిపినారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాళ్ల సత్తిబాబు, పలివెల రవి అనంత్ కుమార్, ఒమ్మి బాల కామేశ్వరరావు, మల్లిపూడి నాగ దీపిక వీరేంద్ర కుమార్, తుమ్మల సునీత రమేష్, అంబటి క్రాంతి, బంగారు సూర్యావతి సత్యనారాయణ, గుజ్జు దుర్గా లక్ష్మణరావు పాల్గొన్నారు.

# జాతీయ వృద్ధుల హెల్ప్ లైన్ 14567



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** వయో వృద్ధులు సహాయం కొరకు హెల్ప్ లైన్ 14567 ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో లిజాతీయ వృద్ధుల హెల్ప్ లైన్ 14567లి పోస్టర్ ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాచారం, భావోద్వేగ సహాయం,తల్లితండ్రులు-వృద్ధుల చట్టాలు, వ్యక్తిగత, కుటుంబ సమస్య లపై న్యాయ సలహాలు, సూచనలు, క్షేత్ర స్థాయిలో సహాయం కోసం లిజాతీయ వృద్ధులకు హెల్ప్ లైన్ 14567లి టోల్ ఫ్రీ నెంబర్ వయో వృద్ధులు ఉపయోగించుకోవాలన్నారు. ఎల్డర్ లైన్ 14567 పై వృద్ధులకు మరియు తల్లితండ్రులకు అవగాహనా కలిగేలేలా జిల్లా యంత్రాంగం చూడాలని, ప్రతి సచివాలయం సిబ్బంది 14567 నెంబర్ పై ప్రజలకు విధిగా అవగాహన కలిగించాలన్నారు. తల్లితండ్రులకు, వృద్ధులకు ఏ అవసరం వచ్చినా 14567 కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్, సబ్ కలెక్టర్ భావన, జాతీయవృద్ధుల దివ్యంగులు-వయోవృద్ధుల శాఖ ఏడి ఎం కిరణ్ కుమార్, వృద్ధుల హెల్ప్ లైన్ స్టేట్ మేనేజర్ పి.శంకరనారాయణ, ఎఫ్ఆర్ఓ టి.తిరుపతిరావు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను పూర్తిచేయాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని, లక్ష్యాన్ని చేరుకొని అధికారులపై చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనుల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. సోమవారం అభివృద్ధి పనుల పురోగతిపై మండల స్థాయి అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు, అమృత్ సరోవర్, భవనాల నిర్మాణం, ఓటీస్, జాతీయ ఉపాధి హామీ పనులు, రీసర్వే, జల జీవన్ మిషన్, భూ సేకరణ, అభివృద్ధి పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు.ఇంటినిర్మాణం చేసుకొనే లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం పొందుటకు, బ్యాంకు అకౌంట్స్ తెరుచుటకు అవసరమైన సహాయం, అవగాహన కల్పించాలని తెలిపారు. నూరుశాతం గ్రౌండింగ్ పూర్తి చేయాలని, నిర్మాణం లో గల 9190 ఇళ్లను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలన్నారురీ సర్వే ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని, లక్ష్యం మేరకు, ప్రణాళిక ప్రకారం పనులు జరగాలని, ప్రతిరోజు రీసర్వేలో జరుగుచున్న పురోగతిని తెలియజేయాలన్నారు.నరేగా పనులలో ఆగష్టు 31 కల్లా ప్లాంటేషన్ పనులు పూర్తిచేయాలని తెలిపారు. గ్రామాలలో జరుగుచున్న నాడు -నేడు పనులు, అంగన్వాడీ, సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, గ్రామ ఆరోగ్య కేంద్రాల నిర్మాణపనుల పురోగతి, జలజీవన్ మిషన్ పనులు సమీక్షించి లక్ష్యం మేరకు సకాలంలో నిర్మాణపనులను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. అదనపు తరగతి గదులు, టాయిలెట్స్ పనులు సెప్టెంబర్ 7వ తేదికల్లా నూరుశాతం గ్రౌండింగ్ చేసి పూర్తి చేయాలన్నారు. టాయిలెట్స్ మరమ్మత్తులు స్కూల్ మెయింటెన్ ఫండ్ నుండి ఖర్చు చేయాలన్నారు.సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్ సమీక్ష చేస్తూ రీ సర్వే పనులు మందకొడిగా సాగుతున్నాయని, లక్ష్యం ప్రకారం ఏ రోజు పనులు ఆ రోజు పూర్తి చేయాలన్నారు. మ్యుటేషన్ అప్లికేషన్స్ కాలపరిమితి దాటకుండా పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ భావన, జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్ర రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఈ ఈ ప్రభాకర్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి ఎం.వి.జి.కృష్ణాజీ, జిల్లా గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి జె.శాంతీశ్వరరావు, జిల్లా పంచాయితి అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అదికారి బ్రహ్మాజీ, యితర అధికారులు పాల్గొన్నారు.

## పంచాంగం

మంగళవారం 30-8-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
భాద్రపద మాసం

తిథి : శు. తదియ మ. 03.35
నక్షత్రం : హస్త రా. 11.47
వర్జ్యం : ఉ. 07.40 ల 09.19 వ




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607


### ఆకాశంలో అద్భుతం.. మేఘంను కమ్మిన ఇంద్ర ధనుస్సు



**హైదరాబాద్:** ఆకాశమంటేనే అద్భుతాలకు నిలయం. మనకు అంతుచిక్కని రహస్యాలెన్నో అక్కడ దాగి ఉంటాయి. చైనాలోని హైకౌ సిటీ అరుదైన దృగ్విషయానికి కేంద్రంగా మారింది. ఆ నగరంలో ఇటీవల ఆకాశంలో ఇంద్ర ధనుస్సు రంగులో మేఘం కనిపించింది. రంగురంగుల్లో మెరిసిపోతున్న మేఘాన్ని చూసి, అందరూ ఆశ్చర్యపోయారు. వెంటనే తమ ఫోన్లు, కెమెరాలను చేతిలోకి తీసుకొని అరుదైన దృశ్యాన్ని బంధించారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.క్యుములోనింబస్ మేఘాల విస్తరణ వల్ల ఈ ఇంద్ర ధనుస్సులాంటి మేఘాలు ఏర్పడతాయి. దీనిని 'పైలస్ క్లౌడ్' అని పిలుస్తారు, 'క్యాప్ క్లౌడ్' లేదా 'హుడ్ క్లౌడ్' అని కూడా అంటారు. ఒక మేఘం వేగంగా పైకి వెళ్తున్నప్పుడు క్యుములస్ పైన స్థిరమైన పొరలో విశ్రాంతి తీసుకునేటప్పుడు మేఘంలో ఇంద్ర ధనుస్సులాంటి ప్రభావం ఏర్పడుతుంది. సాధారణంగా, ఇది కొన్ని నిమిషాలు మాత్రమే ఉంటుంది. ఈ ఒరిజినల్ వీడియోను 'సన్‌లైట్ రెయిన్' అనే ట్విట్టర్ పేజీ షేర్ చేసింది.

### ఆరిలోవలో టీడీపీ సభ్యత్వం నమోదు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఈస్ట్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు అదేశాల మేరకు 11వ వార్డు , గాంధీ నగర్ లో టీడీపీ సభ్యత్వ నమోదు , నూతన ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు . ఆయనతో పాటు 11వార్డు ఇంఛార్జి రాగతి అచుతూ రావు , వార్డు అధ్యక్షుడు ముగడ రాజారావు , ఎం. అప్పారావు,కృష్ణం రాజు,శేఖర్,జయ, ఐటీడీపీ ఛాంపియన్స్ మంగ రాజు,లలిత,ఏర్రజీ,రమణ,పి. శ్రీను, సూరి నారాయణ,రేఖ జ్యోతి, జాన్, గురునాథ్, విజయ, ఇతర వార్డ్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

### సీపీఎం నేత ఆర్.పి రాజుకు ఘన నివాళి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** సీపీఎం ఆరిలోవ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆరిలోవ సెక్టార్ - 5 లో ఆర్ .పి రాజు సంతాప సభలో ఆరిలోవ జోన్ సీపీఎం కార్యదర్శి వి.న్. కుమార్ అధ్యక్షతన సభలో సీపీఎం పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గూ నాయుడు, పార్టీ కంచరపాలెం జోన్ కార్యదర్శి బొట్టా ఈశ్వరమ్మ, మల్కాపురం జోన్ కార్యదర్శి పైడి రాజు, ఐద్వా ఆరిలోవకమిటీ ప్రెసిడెంట్, కార్యదర్శిలు గౌరి, రంగమ్మ , ఆరిలోవ సీపీఎం పార్టీ సీనియర్ సభ్యుడు వి.కృష్ణ మూర్తి, స్థానిక పార్టీ సభ్యులు వి. శాంతి, కుమారి, ఆర్ పి రాజు భార్య ధన లక్ష్మీ, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గూ నాయుడు మాట్లాడుతూ రాజు అకాల మరణం అతని కుటుంబానికి, పార్టీకి తీరని లోటని చెప్పి వారి కుటుంబాన్ని పార్టీ తప్పక ఆదరిస్తుంది అని చెప్పారు. ప్రతి మనిషి పుడతారు, చనిపోతారు. కానీ రాజు మాత్రం తన కుటుంబాన్ని చూస్తూ, పార్టీకి, పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాలుకు సేవ చేసి సమాజంలో మార్పు కొరకు పని చేశారని అన్నారు . అనంతరం నివాళులర్పించి మౌనం పాటించారు.

### ఆర్‌వీఆర్ సిద్ధాంత వ్యాసానికి ఆమోదం

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఆర్.వెంకటేశ్వరరావు సిద్ధాంత వ్యాసం "ఎలిమెంటల్ అనాలిసిస్ యూజింగ్ పైక్స్ టెక్నిక్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫిజిక్స్ విభాగంలో లభించినది. శ్రీ ఆర్.వెంకటేశ్వరరావు తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నంలోని అనిట్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ డా.పి.వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# విశాఖ సమాచారమ్

మంగళవారం 30-8-2022


## దేవాలయ సాంకేతిక

1. మూలవిరాట్ : భూమిలో ఎక్కడైయితే electronic & magnetic తరంగాలు కలుస్తాయో అక్కడ మూల విరాట్ ఉంటుంది. ప్రతిష్ఠించే ముందు రాగి రేకులను కాల్చి ఉంచుతారు. అవి ఈ తరంగాలకు catalystగా పని చేస్తాయి.

2. ప్రదక్షిణ : మనం గుడి చుట్టు clockwise direction లో తిరిగినపుడు ఆ తరంగాల శక్తి మన దేహానికి వస్తుంది. గుడిలోనే దేవుడు వుంటాడా అనేది ఒక వాదన.. ఎక్కడైన వుంటాడు కాని ఈ దేవాలయ దర్శనం అందుకు పెట్టారు. పుణ్యక్షేత్రాలు vedic architecture మీద ఆధారపడి వుంటాయి. యివి మన శరీరం లోని షట్ చక్రాలను ప్రభావితం చేస్తాయి.

3. ఆభరణాలతో దర్శనం : ఆడవారిని మగవారిని నగలు వేసుకుని గుడికి వెళ్ళమనేది మన సంపదను చూపించడానికి కాదు.. బంగారం వంటివి ఈ తరంగాలను బాగా గ్రహిస్తాయని.

4. కొబ్బరి కాయ :ఇది స్వచ్ఛతకు గుర్తు. పై టెంక మన అహంకారాన్ని.. దాన్ని పగలగొడితే వచ్చే కొబ్బరి మన కల్మషం లేని మనసును.. అవతలి వారి ప్రేమ కొబ్బరినీళ్ళు అంత తియ్యగా ఉంటాయి అనడానికి సంకేతం.

5. మంత్రాలు ఉదాహరణకు మనం ఒక ఫోన్ నెంబర్ గుర్తుంచుకోవాలి అంటే 96.. 26.. అలా ఒక పద్ధతిలో అమరుస్తాం.. అంటే మనకి తెలియకుండానే neuronsని ఆక్టివేట్ చేసి డేటా ని దాస్తున్నాం.. అదే విధంగా మంత్రోచ్చారణలు అక్షర నియమంతో ఒక లయను కల్గి neuron లను ఉత్తేజపరువస్తాయి.

6. గర్భగుడి : గర్భగుడి ద్వారం ఒక వైపుకు ఉండటం వల్ల ఆ శక్తిని మన శరీరం గ్రహిస్తుంది. అందుకే మరీ ఎదురుగా కాక ఒక వైపుకు ఉండమంటారు.

7. అభిషేకం : విగ్రహాలు పంచ లోహాలతో ఉంటాయి.. వాటికి పాలు తేనె వంటి వాటితో అభిషేకించినపుడు కింద ఉన్న తరంగాల శక్తితో ఔషధ గుణాన్ని సంతరించుకుంటాయి.

8. హారతి :పచ్చ కర్పూరానికి ఎన్నో ఔషధ గుణాలు.. హారతి తీసుకునేటపుడు ఆ వెచ్చదనాన్ని మన కంటికి తగిలేలా చేయాలి.. దీనికి ఆయుర్వేద పరిభాష లో స్వేదకర్మ అని పేరు. ఊరికే గాల్లో హారతి తీసుకుంటే చాలదు.

9. తీర్థం :ఇందులో పచ్చ కర్పూరం.. తులసి.. లవంగాలు ఇలా ఎన్నో.. పంచామృతంతో అభిషేకం చేసినవి తీర్థం గా ఇస్తారు.

10. మడి :తడిబట్టలకి ఆక్సిజన్ ని ఎక్కువగా తీసుకునే గుణం ఉంటుంది.. అందుకే మడి..!

## గణేష్ ఉత్సవాలు - అనుమతులు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** గణేష్ ఉత్సవ కమిటీలు వారికి అరకు సర్కిల్ పరిధిలోని మూడు పోలీస్ స్టేషన్ల పోలీసు అధికారులు .. తెలియ జేయునది ఏమనగా పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించ దలచినవారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి ఆ కమిటీ వారిదే పూర్తి బాధ్యత అని గుర్తించాలి అనంతరం పంచాయతీ వారి అనుమతి తీసుకోవాలి.

సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే వాళ్ళు అట్టి స్థలానికి సంబంధించిన యజమాని అనుమతి తప్పనిసరిగా పొందవలెను.

విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ సంస్థ నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలి గ్రామాలలో వివిధ కూడళ్ళ వద్ద మండపాలను ఏర్పాటు చేసుకుంటున్నామని పోలీసు వారికి తప్పనిసరిగా తెలియజేయాలి సౌండ్ & మైకులను ఏర్పాటు చేసుకోవడానికి పోలీసు వారి అనుమతులు తప్పనిసరి డీజే సౌండ్ కావల్సిన వాళ్ళు పోలీస్ వారి అనుమతి తీసుకోవాలీ అదే విధంగా గణేష్ ఏర్పాటు చేసే క్రమంలో రోడ్లు బ్లాక్ కావడం కానీ ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి

ఈ నేపథ్యంలో ముందస్తుగా ఆయా ప్రాంతాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేసేవారు పోలీస్ వారికి తగు సమాచారం అందించి వారి నుండి అనుమతులు తీసుకున్న తరువాతనే గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలి పైన తెలియజేసిన అన్ని అనుమతి పత్రాలను పోలీస్ స్టేషన్ నందు ఇచ్చి అనుమతి తీసుకొని మీ కమిటీ పేరు నమోదు చేయించుకోగలరు ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు - ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు విజయవంతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరుచున్నాము

పైన తెలిపిన నిబంధనలు ఎవరైనా అతిక్రమించినట్లయితే వారిపైన తగిన చట్టరీత్యా చర్యలు తీసుకోబడును.

## టీడీపీ సభ్యత్వం నమోదుకు విశేష ఆదరణ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఒమ్మి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యత్వంతో పాటు ఓటర్ నమోదు, ఓటర్ షిఫ్టింగ్, ఓటర్ వెరిఫికేషన్ నిర్వహించారు. రెండు లక్షల రూపాయిల ప్రమాద బీమాను ఉన్నందున స్థానికులు అధిక సంఖ్యలో వచ్చి సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలోవిశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, 9 వ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ , 12 వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, పార్లమెంట్ ఆర్గనిజింగ్ కార్యదర్శి ఒమ్మి పోలరావు, తూర్పునియోజక వర్గం ఐటీడీపి ఇంచార్జ్ బాదరు బాలరాజు, ఒమ్మి రాజు , వార్డు కార్యదర్శి వెంకటరావు, 12 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, స్థానిక పెద్దలు కెర్రు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## కారణజన్ములు గిడుగు రామ్మూర్తి పంతులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగు భాషా దినోత్సవం, గిడుగు రామ్మూర్తి 159 వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో వన్ వే ట్రాఫిక్ జంక్షన్లో ఉన్న తెలుగు తల్లి విగ్రహంకి మాజీ శాసన మండలి సభ్యులు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పూలమాలవేసి జేజేలు పలికారు. నాగ జగదీష్ మాట్లాడుతూ మహనీయులు ఈ లోకంలో గొప్ప కార్యాన్ని సాధించడం కోసం పుడతారని అలాంటి వారిని కారణజన్ములు అంటారని గిడుగు రామ్మూర్తి పంతులు ఆ కోవలోకి వస్తారని అన్నారు. తన జీవితాన్ని భాషా ఉద్యమాల కోసం వెచ్చించిన కార్యశూరుడు గిడుగు. ఆయన తొలి తెలుగు భాషా ఆధునిక భాషావేత్త అంతర్జాతీయ భాష శాస్త్రవేత్త కూడా 1863 ఆగస్టు 29న శ్రీముఖ లింగం సమీపాన పర్వతాల పేట గ్రామం లో జన్మించారని నాగ జగదీష్ అన్నారు. వ్యవహారిక భాష ఉద్యమానికి గిడుగు సారధ్యం వహించారని ఊరూరా సభలో సమావేశాలు జరిపించి ప్రజల్లో తెలుగు భాష పై చైతన్యాన్ని పెంచారని, 1916లో కొవ్వూరులో గిడుగు ఉపన్యాసాన్ని కందుకూరి వీరేశలింగం పంతులు ప్రభావితం అయ్యారని వీరిద్దరూ 1919లో తెలుగు పేరుతో పత్రికను స్థాపించారని, ఆయన గురించి ఒక్క మాటలో చెప్పాలంటే ఆధునిక భాష విజ్ఞాన సర్వస్వం గిడుగని తెలుగు సరస్వతి నోములు పంట అని విశ్వనాథ సత్య నారాయణ గిడుగును కీర్తించారని నాగ జగదీష్ తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ చదరగిరి సత్తిబాబు మల్ల గణేష్, దొడ్డి జగదీశ్వరరావు ,బుద్ధ భువనేశ్వరరావు, విల్లూరి రమణబాబు, కర్రి మల్లేశ్వరరావు, సురే సతీష్, కడిమి శెట్టి సింగ్, కోట్ని కృష్ణ, కుప్పిలి జగన్, బోడి వెంకటరావు, చదరం శివ అప్పారావు, కాండ్రేగుల సత్యనారాయణ , గుడాల సత్యనారాయణ ,పెంటకోట చంద్రావు, జామిరాజు, కొణతాల బాల , ఎల మంచిలి బంగార్రాజు ,కొమ్మోజు రామకృష్ణ, ఒడిసెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలకు బ్యాడ్జు వితరణ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక చినవాల్తేరు కేడీపీఎం స్కూల్‌లో జాతీయ స్పోర్ట్స్‌డేను పురస్కరించుకొని 2022 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సంఘం పలు కార్యక్రమాలను కేడీపీఎం స్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యారులు సంఘం ఏడ్మిన్ డి.లక్ష్మీపతి మాట్లడుతూ స్పోర్ట్స్‌డేను పురస్కరించుకొని ఇక్కడి వెయ్యి మంది విద్యార్థులకు బ్యాడ్జులు మరియు అల్పాహారం అందించామని అన్నారు. ప్రతీ సంవత్సరం తాము చదువుకున్న స్కూలులో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సుమతి భాయీ, ఫిడి రత్నం మరియు పూర్వ విద్యార్థులు ఎన్.బుచ్చి రాజు, సి హెచ్.సరోజ, పి.వి.శివ, కుసుమ మరియు ఇతర విద్యార్థులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాషా పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాతృభాష అమ్మలాంటిందని, మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీపీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ప్రాథమిక విద్యాబోధన మాతృభాషలోనే తప్పనిసరి చేయాలని కోరారు.నేటి నుండి ప్రభుత్వ జీవో లను తెలుగులోనే విడుదుల చేయాలని డిమాండ్ చేశారు.వైకాపా ప్రభుత్వం మాతృభాషను తుంగలో కితుందని అన్నారు.ఈ రోజు తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వన్ వే ట్రాఫిక్ డౌన్ వద్ద ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ మాదంసెట్టి నీలబాబు, రాష్ట్ర కార్యదర్శి కోటీని బాలాజీ, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డేడ జోగి నాయుడు, అర్బన్ జిల్లా కార్యదర్శి పాలారపు త్రినాథ్, రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, రాష్ట్ర తెలుగు మహిళ నాయకులు కొణతాల రత్నకుమారి,వేగి గోపీ కృష్ణ,వాణిజ్య విభాగం సురె సతీష్,దాడి జగన్, మదుపాడ నరసింగ రావు,ఆకుల నానాజీ, శ్రీకాకుళం గణపతి,సాలాపు ఈశ్వరరావు, కాండ్రేగుల రాజు, చదరం శివఅప్పారావు, ఆకుల శ్రీనివాసరావు, గొర్లి శ్రీనివాసరావు,కరక రాజు,బుద్ధ ఈశ్వరరావు,కుంచా చిన్నూ,మళ్ళ సూరిబాబు, బుద్ద బలరాం, కర్రి నాయుడు, బాబు, దొర, తదితరులు పాల్గొన్నారు.

## చింతామణి గణపతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరించిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఇక్కడికి సమీపంలోని సిరిసపల్లి గ్రామం శ్రీ చింతామణి గణపతి దత్త క్షేత్రంలోని చింతామణి గణపతిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్త క్షేత్రంలో జరగనున్న గణపతి నవరాత్రి మహోత్సవాల కరపత్రాన్ని అమర్ నాథ్ విడుదల చేశారు. దత్తక్షేత్రం గణపతి మహోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు 1000 మారేడు మొక్కలు, 1000 గణపతి మట్టి ప్రతిమలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. వీటిని మంత్రి అమర్నాథ్ లాంఛనప్రాయంగా భక్తులకు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న శ్రీచండీ హెూమం పూర్ణాహుతిలో అమర్ నాథ్ పాల్గొన్నారు.

## నిబంధనలన్నీ పక్కాగా పాటించాల్సిందే : ఏడిఏ రవిబాబు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పాఠశాల నిర్వహణలో అన్ని ప్రభుత్వ నిబంధనలను పక్కాగా పాటించాల్సిందేనని విద్యాశాఖ అనకాపల్లి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఏ రవిబాబు అన్నారు. అనకాపల్లి జీవీఎంసీ లక్ష్మీదేవి పేట ప్రాథమిక పాఠశాలను సోమవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. ఉపాధ్యాయులు, పిల్లల హాజరును పరిశీలించారు. మధ్యాహ్నం భోజన పథకం లో వినియోగిస్తున్న సామాగ్రిని చూశారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోడిగుడ్ల బరువుని తనిఖీ చేశారు. భోజనానికి వాడుతున్న వస్తువుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల హాజరును పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. నమోదు పెంచితే అందుకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియామకం చేపడతామన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామస్తులు సహకరిస్తే పక్కా భవనాలు కూడా నిర్మించి పాఠశాలలను అభివృద్ధి చేస్తామన్నారు. పాఠశాలను అభివృద్ధి చేయడానికి మంత్రి గుడివాడ అమర్నాథ్, స్థానిక కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మి, 83వ వార్డు ఇన్చార్జి జాజుల రమేష్ లు కూడా కృషి చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు పెనుమత్స కృష్ణంరాజు, రాజులమ్మ, విశ్రాంత విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, స్థానిక నాయకులు సముద్రాలు, జోగిరాజు, గణేష్, కుమార్ గ్రామ కమిటీ, ఆలయ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గణపతి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతిని పూజించాలనీ ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకులు, ముత్యాల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. వినాయక చవితి నీ పురస్కరించుకొని సోమవారం వెంకటేశ్వర రావు స్వగృహం వద్ద వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టో పారిష్ విగ్రహాల, రంగులు ,కెమికల్స్ వలన నదీ జలాలు కలుషితం అవుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని రక్షించాలి అన్న దృక్పథం తో ఒక యజ్ఞం లా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజిద్దాం అని అన్నారు. ఈ వినాయక ప్రతిమ ల పంపిణీ లో వెంకటేశ్వరరావు కుమారులు రాజేష్ సతీష్ లు పాల్గొని 500 ల మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ యువసేన సభ్యులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మిరియాలు వల్ల ఉపయోగాలు



మిరియాలను మసాలాల్లో రారాజు అని పిలుస్తారు. ఇది వంటకాలకు ఘాటైన రుచిని ఇస్తుంది. మిరియాలు.. ఆహారం రుచని పెంచడమే కాకుండా, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. ఆయుర్వేదంలో వ్యాధులను నయం చేయడానికి మిరియాలను ఔషదంలా వాడతారు. మిరియాలు క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులను నుంచి రక్షిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నల్ల మిరియాల్లో పెప్పరైన్, కాప్సేసిన్ అనే కెమికల్స్ ఉంటాయి. వీటి వల్లే మిరియాలకు ఘాటైన వాసన ఉంటుంది. ఈ పెప్పరైన్ శ్వాసను నియంత్రించి మెదడు పనితీరుని చురుగ్గా ఉంచుతుంది. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇవే మనలో వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. మిరియాలాలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మంచిది. గాయాలు నయం చేయడానికి, జీవక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. దీనిలో విటమిన్ ఇ, విటమిన్ కె, విటమిన్ బి6, థయామిన్, నియాసిన్, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి.

ఆయుర్వేదంలో మిరియాలను శక్తివంతమైన ఔషదంలా పరిగణిస్తారని ఆయుర్వేద వైద్యురాలు దీక్షా భావ్సర్ అన్నారు. నల్ల మిరియాలను ఆయుర్వేదంలో మారీచ అని పిలుస్తారని అన్నారు. మిరియాలు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా వాడాలో డా. దీక్షా భావ్సర్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో షేర్ చేశారు. మిరియాలు 22 ఆరోగ్య సమస్యలకు ఔషదమని దీక్షా భావ్సర్ అన్నారు.

**వీటికి ఔషదం..** మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. మిరియాలు తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది.

జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఆయాసాన్ని తగ్గించడానికి మిరియాలు గొప్పగా పని చేస్తాయి.

మిరియాలు కాలేయాన్ని శుద్ధిచేసి దాని పనితీరును మెరుగుపరుస్తాయి. ఫ్యాటీలివర్‌ని అదుపులో ఉంచుతాయి.

మిరియాలు పేగులను శుభ్రపరిచి జీర్ణసంబంధ సమస్యలను దూరం చేస్తాయి. పొట్ట, పేగుల్లోని అదనపు గాలిని తొలగిస్తాయి.

మిరియాలలో ఉండే.. అనోరెక్సియా టేస్ట్ బడ్స్‌ను ఉత్తేజితం చేస్తాయి. దీనివల్ల జీర్ణక్రియ వేగంగా జరుగుతుంది.

మిరియాలలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. మిరియాలు తీసుకుంటే.. కీళ్ల నొప్పులు, పేగులలో మంట తగ్గుతుంది.

మిరియాలలో ఉండే.. పైపరైన్ యాంటీఆక్సిడెంట్‌గా పని చేసి.. శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది. దీనివల్ల గుండె సమస్యలు, క్యాన్సర్, ఆస్తమా, డయాబెటిస్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

**నోటి ఆరోగ్యానికి మంచిది**

అలర్జీలు, సైనసైటిస్‌లకు అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుంది.

శరీరంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.

అల్జీమర్స్, మెదడు ఆరోగ్యానికి మంచిది.

క్యాన్సర్‌ను నివారించడానికి, పోరాడటానికి కూడా మిరియాలు సహాయపడతాయి.

**ఎలా తీసుకోవాలి..** మీరు పైన పేర్కొన్న వ్యాధులతో బాధపడుతుంటే, వాటి నుంచి దూరంగా ఉండాలనుకుంటే.. ప్రతిరోజూ ఒక నల్ల మిరియాలు తింటే చాలు.. దాన్ని డైరెక్ట్‌గా నమలవచ్చు, మీ ఆహారంలో వేసుకున్నా మంచిదే. మంచి రిజల్ట్స్ రావడానికి ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపతో ఒక నల్ల మిరియం తినాలని డా. దీక్షా భావ్సర్ సూచించారు. ఇలా చేస్తే హార్మోన్ల అసమతుల్యత, డయాబెటిస్, అమినోరియా, నెలసరి సమస్యలు దూరమవుతాయి.

**తేనెతో తినండి..** నల్ల మిరియాలు, తేనె కలిపి తింటే ఆరోగ్యానికి మంచిదని డా. దీక్షా భావ్సర్ అన్నారు. మిరియాలను పసుపు, తేనలో కలుపుకుని తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుందని, శ్వాసకోశ సమస్యలు దూరమవుతాయని అన్నారు.

**మిరియాల పాలు..** నిద్రపోయే ముందు కొంచెం మిరియాల పొడి, శొంఠి పొడి, వేడి పాలల్లో వేసుకుని తాగితే.. నిద్రలేమి సమస్య దూరమవుతుంది, కీళ్ల నొప్పులు తగ్గుతాయి, ఇమ్యూనిటీ పెరుగుతుంది.

**మిరియాలు నెయ్యి..** నిద్రపోయే ముందు ఒక స్పూన్ నెయ్యిలో మిరియాల పొడి వేసుకుని తాగితే.. ఒత్తిడి దూరమవుతుంది, మానసిక ఆరోగ్య మెరుగుపడుతుంది, ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇవన్నీ కదరకపోతే.. మీ వంటల్లో మిరియాలు వాడవచ్చని డా. దీక్షా భావ్సర్ అన్నారు.

# మధుమేహ వ్యాధిగ్రస్తులు కాఫీ తాగవచ్చా?

ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే మన చేతులను ఆక్రమించేది కాఫీ. ఒక కప్పు కాఫీ లేకుండా మీ రోజును ప్రారంభించడం కష్టమని మీరు భావిస్తున్నారా? రోజంతా రిఫ్రెష్‌గా ఉండేందుకు కాఫీ సహాయపడుతుంది. ఇది మైకము మరియు బద్ధకాన్ని ప్రేరేపించినప్పుడు, ఇది మీకు చాలా అవసరమైన పానీయం. కానీ మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, విషయాలు మీకు ఒకే విధంగా ఉండకపోవచ్చు. షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవడానికి అనుసరించాల్సిన అంతులేని పరిమితులు ఉన్నాయి.

ఒక కప్పు కాఫీ అన్నింటినీ సరిచేయగలదని తిరస్కరించడం లేదు మరియు ఒక కప్పు కాఫీ బరువు, ఒత్తిడి, అలసట మరియు క్యాన్సర్ అవకాశాలను నిర్వహించడంలో సహాయపడుతుంది.

మధుమేహ వ్యాధిగ్రస్తులు 'ఏం తినాలి' మరియు 'ఏం తినకూడదు' అనే అంశం చాలా కాలంగా చర్చనీయాంశమైంది. కానీ కాఫీ మరియు టీ వంటి కెఫిన్ పానీయాల విషయానికి వస్తే, మనం తరచుగా హానిని చూడకుండా ఈ సమ్మేళనాల ప్రేమకు లొంగిపోతాము. కానీ మధుమేహం విషయానికి వస్తే, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది, ఇది టైప్ 1 డయాబెటిస్‌కు కారణమవుతుంది లేదా ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించదు, ఇది టైప్ 2 డయాబెటిస్‌కు కారణమవుతుంది. ఇన్సులిన్ ప్రాథమికంగా ప్యాంక్రియాస్ ద్వారా స్రవించే హార్మోన్. ఇది కణాలలోకి చక్కెరను ప్రసరింపజేయడంలో సహాయపడుతుంది, ఇక్కడ అది సమర్థవంతంగా శక్తిగా మార్చబడుతుంది.

**గుండె వ్యాధి :** శరీరం తగినంత ఇన్సులిన్ తయారు చేయలేనప్పుడు లేదా సరిగ్గా ఉపయోగించలేనప్పుడు, ఆహారం నుండి గ్రహించిన చక్కెర రక్తంలో పెరుగుతుంది. ఇది అలసట, అధిక మూత్రవిసర్జన మరియు దాహం యొక్క భావాలకు దారితీస్తుంది. అలాగే, దీర్ఘకాలిక మధుమేహం గుండె జబ్బులు, దృష్టి నష్టం మరియు మూత్రపిండాల వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది.




**కాఫీ మీ చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందా?**

సహజంగా చురుకుదనాన్ని మెరుగుపరచడానికి, బరువును నిర్వహించడానికి మరియు మీకు తక్షణ శక్తిని అందించడానికి కాఫీ తగినంత ఆరోగ్యకరమైనది. మధుమేహం విషయానికొస్తే, కాఫీ రక్తంలో చక్కెర పెరుగుదలకు కారణం కాదు. కానీ చక్కెర, పాలతో చేసిన క్రీమ్, ఐస్ క్రీమ్‌లు లేదా క్రీమ్ చీజ్ వంటి సంకలితాలు కాఫీలోని పోషక విలువలను తగ్గిస్తాయి. ఇది చక్కెర స్థాయిలలో అసమతుల్యత మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని కలిగిస్తుంది.

**మధుమేహం మరియు కెఫిన్ తీసుకోవడం :** అధ్యయనాల ప్రకారం, కాఫీలో అనేక రకాల యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచడంలో మరియు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. వృద్ధాప్యం మరియు వ్యాధికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తుంది. అయితే, మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, మీరు కాఫీ మరియు ఇతర కెఫిన్ ఆధారిత పానీయాల తీసుకోవడం మితంగా ఉండేలా చూసుకోండి. ఎందుకంటే ఇది రక్తపోటు స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది.

**పరిశోధనలు ఏం చెబుతున్నాయి:** మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ ప్రభావం గురించి అనేక అధ్యయనాలు ఉన్నాయి. ఒకసారి కాఫీ తాగడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుందని ఒక అధ్యయనం చూపిస్తుంది, అయితే ఇతర పరిశోధనలు చక్కెర మరియు పాలు జోడించకుండా కాఫీ తాగడం వల్ల సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించవచ్చని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ తాగడం యొక్క ప్రభావాన్ని నిర్ధారించడానికి మరింత పరిశోధన అవసరం.

నిజానికి, కొన్ని అధ్యయనాల ప్రకారం, కెఫీన్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని మరియు చివరికి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందని నమ్ముతారు. FDA మార్గదర్శకాల ప్రకారం, మధుమేహం ఉన్న వ్యక్తులు ప్రయోజనాలను పొందేందుకు మరియు సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించడానికి కాఫీని మితంగా తీసుకోవాలి.

# ప్రోటీన్లు జుట్టుకు పోషకాలను అందిస్తాయి



ప్రోటీన్ జుట్టుకు పోషకాలను అందిస్తుందని మీకు తెలుసా? కాబట్టి, జుట్టు కోసం ప్రోటీన్ ప్యాక్‌లను ఉపయోగించడం వల్ల మీ జుట్టు మెరుగ్గా ఉంటుంది. మీ జుట్టు సంరక్షణకు ప్రోటీన్ ప్యాక్‌లు అద్భుతమైన పదార్థం. ఇవి జుట్టుకు లోతైన పోషణను అందించడంలో సహాయపడతాయి. ప్రోటీన్ ప్యాక్‌లను ఉపయోగించడం వల్ల కూడా జుట్టు రాలడం తగ్గుతుంది.

ఈ ప్యాక్‌లు జుట్టు ఆకృతిని మెరుగుపరచడంలో మరియు జుట్టును మృదువుగా చేయడంలో సహాయపడే సహజ పదార్థాలతో తయారు చేయబడ్డాయి. ఇది చుండ్రు చికిత్సకు గ్రేట్ గా సహాయపడుతుంది మరియు జుట్టుకు మెరుపు మరియు బలాన్ని ఇస్తుంది. ఇక్కడ కొన్ని ప్రోటీన్ హెయిర్ మాస్క్‌లు ఉన్నాయి, వీటిని మీరు ఆరోగ్యకరమైన, మెరిసే మరియు మందపాటి జుట్టు కోసం ఇంట్లోనే సిద్ధం చేసుకోవచ్చు.

తేనె, ఆపిల్ సైడర్ వెనిగర్ మరియు గుడ్డు తేనె - 2 టీస్పూన్లు, ఆపిల్ సైడర్ వెనిగర్ - 1/4 కప్పు మరియు గుడ్లు - 2 ఈ మాస్క్ కోసం మీకు కావలసిందల్లా. ఒక గిన్నెలో గుడ్లు కొట్టండి (సొనలను విస్మరించవద్దు). దానికి యాపిల్ సైడర్ వెనిగర్ మరియు తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మీ తలకు పట్టించి, మీ జుట్టు చివరలను పూయండి. తలను గుడ్డతో కప్పండి. 20 నిమిషాల తరువాత, మీ జుట్టును చల్లని నీరు మరియు షాంపూతో కడగాలి. గుడ్లు ప్రోటీన్ యొక్క అద్భుతమైన మూలం మరియు జుట్టు పెరుగుదల మరియు మొత్తం ఆరోగ్యాన్ని నిర్వహించడానికి కూడా సహాయపడతాయి.

అవొకాడో మరియు మయోన్నైస్ దీనికి సగం అవకాడో మరియు 2 టీస్పూన్ల గుడ్డు మయోన్నైస్ అవసరం. అవొకాడోను సగానికి కట్ చేసి బాగా మెత్తగా చేయాలి. దానికి రెండు టేబుల్ స్పూన్ల మయోనైస్ కలపండి. ఈ మాస్క్‌ను మీ జుట్టుకు (నెత్తి నుండి చివర్ల వరకు) అప్లై చేయండి. వేళ్లతో తేలికగా మసాజ్ చేయండి. వెంట్రుకలను దువ్వెన చేయడానికి విస్తృత-పంటి దువ్వెనను ఉపయోగించండి మరియు మొత్తం ముసుగును పొందండి. సుమారు 30 నిమిషాల తర్వాత దానిని కడగాలి. ప్రోటీన్ మరియు ఇతర సమృద్ధిగా ఉండే పోషకాలతో నిండిన అవకాడో మీ జుట్టును బలపరుస్తుంది.

గుడ్లు - 1, పాలు - 1 కప్పు, నిమ్మరసం - 2 టేబుల్ స్పూన్లు, ఆలివ్ ఆయిల్ - 2 టేబుల్ స్పూన్లు బాగా కొట్టండి. దీన్ని బ్రష్‌తో తలకు, జుట్టుకు పట్టించాలి. జుట్టును ఒక గుడ్డతో కప్పండి. 30 నిమిషాల తరువాత, మీ జుట్టును తేలికపాటి షాంపూతో కడగాలి. ఈ ముసుగులో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది జుట్టు రాలడాన్ని నివారించడంలో సహాయపడుతుంది మరియు జుట్టు ఆరోగ్యంగా మెరుస్తుంది.

మెంతి హెయిర్ మాస్క్ 2 టేబుల్ స్పూన్ల మెంతి గింజలను రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే దీన్ని బాగా గ్రైండ్ చేసి బ్రష్‌తో తలకు, జుట్టుకు పట్టించాలి. జుట్టును ఒక గుడ్డతో కప్పండి. 45 నిమిషాల తర్వాత, తేలికపాటి షాంపూతో మీ జుట్టును కడగాలి. మెంతికూరలో ప్రోటీన్ మరియు లెసిథిన్ ఉంటాయి. ఇది ఫోలికల్స్‌ను బలపరుస్తుంది మరియు చుండ్రు చికిత్సకు కూడా గొప్పది. ఇది జుట్టు రాలడాన్ని నివారించడంలో సహాయపడుతుంది.

గుడ్డు మరియు పెరుగు ప్రోటీన్ హెయిర్ ప్యాక్ ఒక గుడ్డు పచ్చసొనను 5 టీస్పూన్ల పెరుగుతో కలపండి. ఈ మిశ్రమాన్ని మీ జుట్టుకు పట్టించి 30 నిమిషాల పాటు అలాగే ఉంచండి. తర్వాత మీ జుట్టును చల్లటి నీటితో కడిగి షాంపూ మరియు కండీషనర్ రాయండి. వేడి మరియు స్టైలింగ్ నష్టం నుండి జుట్టును రక్షించడంలో ఈ మాస్క్ చాలా సహాయపడుతుంది.

శీకాకాయ్ ప్రోటీన్ హెయిర్ ప్యాక్ కుంకుడుకాయ పొడి - 3 టీస్పూన్లు మరియు శెనగ పిండి - 3 టీస్పూన్లు కొంచెం నీళ్లతో కలిపి పేస్ట్ చేయాలి. ఈ ప్రోటీన్ హెయిర్ ప్యాక్ ను స్కాల్ప్ మరియు హెయిర్ పై అప్లై చేయండి. గంటసేపు అలాగే ఉంచి తర్వాత నీళ్లతో కడిగేయాలి. సీవీడ్ అనేది సహజమైన హెయిర్ క్లెన్సర్ కాబట్టి షాంపూ ఉపయోగించాల్సిన అవసరం లేదు. ఈ ప్రోటీన్ ప్యాక్ జుట్టు బలాన్ని మరియు మొత్తం ఆరోగ్యాన్ని నిర్వహించడానికి మంచిది.

ఫ్రూట్, కోకోనట్ మిల్క్ హెయిర్ ప్యాక్ ఒక అరటిపండు మరియు కొబ్బరి పాలు - 1 కప్పు బాగా కలపండి. దీన్ని తలకు, జుట్టుకు పట్టించాలి. 30 నిమిషాల తరువాత, మీ జుట్టును చల్లటి నీటితో కడగాలి. ఈ ప్యాక్‌లో ఫాస్పరస్ మరియు ప్రోటీన్లు ఉంటాయి. ఇది పొడి మరియు దెబ్బతిన్న జుట్టుకు పోషణను అందిస్తుంది.

# ఏఏ రాశి వారు ఏ గణేశుడి రూపాన్ని పూజించాలి

గణేశుడిని పూజిస్తే జీవితంలో ఎదురయ్యే అన్ని అడ్డంకులు తొలగిపోతాయి. భక్తులు భక్తితో వేడుకునే వరాన్ని వినాయకుడు ప్రసాదిస్తాడు, వినాయకుడిని పూజించడం వల్ల సంపద, హోదా, కీర్తి, జ్ఞానం పెరుగుతాయి. ఏ పూజకైనా ముందుగా వినాయకుడిని పూజించాలి. వినాయకుడిని పూజించకుండా పూజలు జరగవు.

గణేశుడిని ఎలా పూజించినా తృప్తి చెందుతారు కానీ మీ రాశిని బట్టి పూజిస్తే మరిన్ని ఫలితాలు వస్తాయి. రాశి ప్రకారం వినాయకుడిని ఎలా పూజించాలో, ఏ రూపంలో పూజించాలో జ్యోతిష్య శాస్త్రం చెబుతోంది.

**మేషం:** 21 మార్చి - 19 ఏప్రిల్ మీరు ఇంట్లో ఎరుపు రంగులో పెయింట్ చేయబడిన గణేశ విగ్రహాన్ని ప్రతిష్ఠించి, సిందూర్ లేదా ఎరుపు రంగు షేడెడ్ వస్త్రాలతో అలంకరించాలి. బెల్లం, దానిమ్మ, ఎండు ఖర్జూరం, ఎర్ర గులాబీ మరియు 11 దుర్వాలతో తయారు చేసిన లడ్డూలను వినాయకుడికి నైవేద్యంగా సమర్పించండి. మీ రాశిని మండుతున్న అంగారక గ్రహం పాలిస్తుంది కాబట్టి మీరు పూజ సమయంలో ఎరుపు రంగు దుస్తులు ధరించాలి. పూజ చేయడానికి వక్రతుండ విగ్రహం/గణపతి రూపాన్ని ఎంచుకోండి. మోతీచూర్ లడ్డూలను ప్రసాదంగా అందజేయడం ఉత్తమం. ఇది మీకు పోరాటాలు మరియు అడ్డంకుల నుండి స్వేచ్ఛను కలిగిస్తుంది.

**మంత్రం - ఓం వక్రతుండాయ హం?**

**వృషభం:** 20 ఏప్రిల్ - 20 మే ఇంట్లో నీలిరంగు గణపతి విగ్రహాన్ని ఉంచి తెల్లని వస్త్రాలతో అలంకరించుకోవాలి. పూజ సమయంలో, మోదకం, తెల్లటి పువ్వులు, పరిమళ ద్రవ్యాలు, మిశ్రి మరియు కొబ్బరి లడూలను సమర్పించండి. మీ రాశి శుక్రుని ఆధీనంలోకి వస్తుంది, అంటే మీరు పూజ చేయడానికి తెలుపు లేదా ఎరుపు వస్త్రాలను ఉపయోగించాలి. మీరు నీలిరంగు గణేశుని విగ్రహాన్ని ప్రతిష్ఠించి దానిని తెల్లని వస్త్రాలతో అలంకరించాలి. మీరు మోదకం, తెల్లటి పువ్వులు, పరిమళ ద్రవ్యాలు, మిశ్రి మరియు కొబ్బరి లడ్డూలను గణేశుడికి ప్రసాదంగా సమర్పించవచ్చు. దీనితో పాటు, గణేశుడికి కొబ్బరి ఆధారిత స్వీట్లు, నెయ్యి మరియు పంచదార మిఠాయిని సమర్పించండి.

**మంత్రం - ఓం హ్రీం గ్రీం హ్రీం ॥**

**మిథునం:** 21 మే - 20 జూన్ మీ రాశికి అధిపతి అయిన బుధుడు ఆరాధన సమయంలో ఆకుపచ్చని బట్టలు ధరించడం ముఖ్యం. మీరు పూజ పదార్థాల జాబితాలో తమలపాకులను తప్పనిసరిగా చేర్చాలి. ఇలా చేయడం వల్ల మీకు జ్ఞానం లభిస్తుంది. అలాగే, ప్రసాదంగా, మూంగ్ లడూ, తమలపాకులు (పాన్), పచ్చి ఏలకులు, దుర్వా, పచ్చి పండ్లు మరియు డ్రై ఫ్రూట్‌లను సమర్పించండి.

**మంత్రం - ఓం శ్రీం గం లక్ష్మి**

**కర్కాటకం:** 21 జూన్ - 22 జూలై మీరు తప్పనిసరిగా తెల్లటి రంగులో ఉన్న గణేశుడి విగ్రహాన్ని ఎంచుకుని గులాబీ రంగు దుస్తులతో అలంకరించుకోవాలి. మోదకం, అన్నం పాయసం, వెన్న మరియు గులాబీ పువ్వులను ప్రసాదంగా సమర్పించండి. మీ పాలకుడైన చంద్రుడు, కాబట్టి మీరు పూజ ప్రారంభించే ముందు తప్పనిసరిగా తెల్లని దుస్తులు ధరించాలి మరియు మజ్జిగ మరియు బియ్యం లావాతో పాటు మఖానా మరియు పాలతో చేసిన ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించాలి, తద్వారా మీ జీవితం ఆనందం మరియు శాంతితో ధన్యం అవుతుంది.

**మంత్రం - ఓం ఏకదంతాయ హం?**

**సింహం:** 23 జూలై - 22 ఆగస్టు సూర్యుడు మీ రాశిని పాలిస్తాడు కాబట్టి, పూజకు ఎరుపు రంగు దుస్తులు ధరించడం సరైన ఎంపిక. ఎరుపు రంగు గణేశ విగ్రహాన్ని ఉంచి దానిపై ఎర్రటి గుడ్డ కప్పండి. నైవేద్యానికి బెల్లం ఆధారిత స్వీట్లు, గన్నేరు పువ్వులు మరియు ఎండు ఖర్జూరాల లడ్డూను ఎంచుకోవాలి. స్వామికి మోతీచూర్ లడ్డూలను సమర్పించండి. మీరు ఈరోజు గణేశుడితో పాటు లక్ష్మి దేవిని పూజిస్తే, మీరు మీ జీవితంలో ఆనందం మరియు శ్రేయస్సును అనుభవిస్తారు.

**మంత్రం - ఓం శ్రీ గం సౌభాగ్య గణపతేయ వరవరదం సర్వజనం మేం వశమానాయ స్వాహా?**

**కన్య:** 23 ఆగస్టు - 22 సెప్టెంబర్ పూజ కోసం ఆకుపచ్చ రంగు గణేశ విగ్రహాన్ని ఎంచుకోండి, ఆకుపచ్చ పట్టు వస్త్రాలతో అలంకరించండి. దేవుడికి పండ్లు, మూంగ్ దాల్ లడ్డూలు, ఆకులు, పచ్చి ఏలకులు, ఎండుద్రాక్ష, దువ్వ మరియు డ్రై ఫ్రూట్స్. పూజ చేసేటప్పుడు ఆకుపచ్చని బట్టలు ధరించండి. మీరు ఖీర్ మరియు పండ్లను ప్రసాదంగా కూడా అందించవచ్చు, ప్రతిరోజూ 108 సార్లు ఓం గణపతాయై నమః అనే మంత్రాన్ని జపించడం చాలా ప్రయోజనకరం.

**మంత్రం - ఓం గం గణపతాయై నమః?**

**ఓం శ్రీం శ్రియై: నమః?**

**తుల:** 23 సెప్టెంబర్ - 22 అక్టోబర్ మీరు తెలుపు రంగు లేదా నీలం రంగు వినాయకుని విగ్రహాన్ని ఉపయోగించవచ్చు మరియు విగ్రహాన్ని తెల్లటి దుస్తులతో అలంకరించవచ్చు. మీ రాశికి అధిపతి అయిన శుక్రుడు భౌతిక మరియు వైవాహిక ఆనందానికి కారకుడు. నారింజ రంగు దుస్తులు ధరించి, పూజ నిర్వహించేటప్పుడు మరియు గణపతికి లడ్డూలు, అరటిపండ్లు, తెల్లని రంగుల పువ్వులు, పరిమళం మరియు మిశ్రి సమర్పించడం వినాయకుడికి నచ్చుతుంది. మీరు గణేశుడికి కొబ్బరి లడ్డూలను ప్రసాదంగా కూడా అందించవచ్చు.

**మంత్రం - ఓం హ్రీం, గ్రీం, హ్రీం?**

**వృశ్చికం:** 23 అక్టోబర్ - 21 నవంబర్ ఈ రాశి వారు ఇంట్లో ఎరుపు రంగులో ఉన్న గణేశుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఎరుపు రంగు, వెర్మిలియన్ వస్త్రాలతో అలంకరించుకోవాలి. మీ రాశికి అంగారకుడు పాలించే గ్రహం మరియు మీరు వినాయకుడిని పూజించడానికి ఎరుపు రంగు దుస్తులను ఎంచుకోవాలి. అతని విగ్రహాన్ని కూడా ఎరుపు మరియు వెర్మిలియన్ దుస్తులతో అలంకరించండి. గణేశుడికి ప్రతిరోజూ ఎర్రటి పువ్వులు మరియు మోదకం సమర్పించండి. బెల్లం లడ్డూలు, ఎండు ఖర్జూరాలు, దానిమ్మ మరియు ఎర్ర గులాబీలను కూడా అందించడం మంచిది. ఇది మీకు అన్ని సమస్యల నుండి విముక్తిని ఇస్తుంది. ప్రతిరోజూ జపించే ఓం నమో భగవతే గజాననయ మంత్రం యొక్క ఒక జపమాల గొప్పగా సహాయపడుతుంది.

**మంత్రం - ఓం హ్రీం ఉమాపుత్రాయ నమః/**

**ధనుస్సు:** 22 నవంబర్ - 21 డిసెంబర్ పసుపు రంగులో ఉన్న విగ్రహాన్ని ఎంచుకుని, పసుపు దుస్తులతో అలంకరించండి. పూజ సమయంలో పసుపు రంగు, మోదకం మరియు అరటిపండుతో పువ్వులు మరియు స్వీట్లను సమర్పించండి. బృహస్పతి మీ రాశి కాబట్టి పసుపు వస్త్రాలు ధరించడం మరియు గణేశుడికి శనగపిండి లడ్డూలు సమర్పించడం శుభప్రదం. ఇలా చేయడం వల్ల కోరికల నెరవేర్పుతో పాటు దంపతులకు గౌరవం మరియు వైవాహిక ఆనందం ఏర్పడుతుంది.

**మంత్రం - హరిద్రరూప హంగం గ్లౌం హరిద్రాగణపతయై వరవరద దుష్ట జనహృదయం స్తమ్భయ స్తమ్భయ స్వాహా?**

**మకరం:** 22 డిసెంబర్ - 19 జనవరి భగవంతుని చుట్టూ వస్త్రం చుట్టడానికి



నీలిరంగు నీడగా ఉండాలి. మీ అధిపతి శని అయినప్పటికీ, పూజా ఆచారం కోసం మీరు ధరించడానికి ఎరుపు రంగు దుస్తులను ఎంచుకోవాలి. భోగ్ కోసం, ఎండుద్రాక్ష, తెల్లటి పువ్వులు నువ్వుల లడ్డూలు మరియు సిందూరం కలిపిన మల్లె నూనెను ఎంచుకోండి. ప్రసాదం కోసం డ్రై ఫ్రూట్‌లను కూడా ఎంచుకోవచ్చు, తద్వారా మీరు మీ పనులలో పురోగతిని పొందుతారు. మకర రాశి అయినందున, మీరు తప్పనిసరిగా శక్తి వినాయకునికి ప్రతిరోజూ ప్రార్థనలు చేయాలి మరియు ప్రతిరోజూ 'ఓం గణ ముక్త్యే ఫట్ మంత్రం' యొక్క జపమాల జపించాలి.

**మంత్రం -ఓం లంబోదరాయ నమః.**

**కుంభం:** 20 జనవరి - 18 ఫిబ్రవరి నీలిరంగు గణేశ విగ్రహాన్ని ఎంచుకుని, నీలిరంగు దుస్తులతో అలంకరించండి. నైవేద్యంగా, ఖోవా, ఎండుద్రాక్ష, పచ్చి పండ్లతో చేసిన స్వీట్‌లను అందించండి మరియు సిందూర్‌తో కలిపిన మల్లెల నూనెతో పాటు తెల్లటి పువ్వులు మరియు బెల్లం లడ్డూలను సమర్పించండి. మీరు గణేశుడికి, పంచామృతం మరియు నల్ల శనగతో చేసిన కిచడీని కూడా సమర్పించవచ్చు. మీరు ఈ రోజున ముఖ్యంగా పేదలకు దుప్పట్లు, సబ్బు, బట్టలు మరియు ధాన్యాలను దానం చేయాలి.

**మంత్రం - ఓం గం ముక్తయే ఫట్**

**మీనం:** 19 ఫిబ్రవరి - 20 మార్చి మీ రాశికి అధిపతి అయిన బృహస్పతి మరియు గణేశుని శాంతింపజేయడానికి, మీరు గణపతిని పూజించడానికి నారింజ రంగు దుస్తులు ధరించాలి. మీ కొనసాగుతున్న ప్రయత్నాలన్నీ ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముగుస్తాయి. గణేశుడికి మోతీచూర్ లడ్డూలను సమర్పించండి. ముదురు పసుపు రంగులో ఉన్న గణేశుడి విగ్రహానికి పూజ చేసి పసుపు బట్టలు కట్టుకోండి. పసుపు బట్టలు, పసుపు పువ్వులు, బాదం, పసుపు రంగుల స్వీట్లు బేసన్ లడ్డూలు మరియు అరటిపండును ప్రసాదంగా ఉపయోగించండి.

**మంత్రం - ఓం సర్వేశ్వరాయ నమః.**

# శారీరక ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** శారీరక ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని శాసనసభ్యులు అలజంగి జోగారావు తెలిపారు.ప్రముఖ హాకీ క్రీడాకారులు, మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఆర్.సి.ఎం. స్కూలులో నిర్వహించిన జాతీయ క్రీడాదినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం నుండి ఆర్.సి.ఎం . స్కూలు వరకు జరిగిన ర్యాలీకి జాయింటు కలెక్టరు ఒ. ఆనంద్ జెండా ఊపి పారంభించారు. క్రీడా దినోత్సవ కార్యక్రమం ధ్యాన్ చంద్ చిత్రపటానికి శాసనసభ్యులు అలజంగి జోగారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు అలజంగి జోగారావు మాట్లాడుతూ నిరంతర సాధనతోనే లక్ష్యాలను చేరుకోచ్చని, అబివృద్ధి సాధనతోనే సాధ్యమని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు, ఆటలు కూడా ముఖ్యమని తెలిపారు. జిల్లాలో మారుమూల ప్రాంతానికి చెందిన అర్జున అవార్డు గ్రహీత బాక్సింగు క్రీడాకారులు సీరా జయరాం, పారా ఒలింపియన్ రాముద్రి సోమేష్, జాతీయ స్వర్ణపతక విజేత బాడీ బిల్డర్ పడాల సంతోష్ ఎంతో కృషితో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి స్పూర్తిగా నిలిచారని, వారి విజయాలు విద్యార్థులలో క్రీడా స్పూర్తిని నింపాలన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు క్రీడలలో రాణించి జిల్లాకు అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలన్నారు. ఆశయ సాధనకు ఎంతకష్టమైనా ఎదుర్కోవాలనే శ్రీ శ్రీ మాటలకు స్పూర్తిగా తీసుకొని విజయాలు సాధించాలని తెలిపారు.ఈ సంధర్భంగా అర్జు అవార్డు గ్రహీత బాక్సింగు క్రీడాకారుడు సీరా జయరాం, బాడీబిల్డింగులో జాతీయ స్వర్ణపతక విజేత పడాల సంతోష్, పారా ఒలింపియన్ రాముద్రి సోమేష్, కబాడీ జాతీయ క్రీడాకారులు కోట సంతోష్, కలయల రమేష్ లను సన్మానించారు. అదేవిధంగా కీడలలో రాణిస్తున్న పాఠశాలలు జిల్లాపరిషత్ బాలికల హైస్కూలు జి.ఎల్.పురం, వీరఘట్టం, నర్సిపురం, ఐ.టి.డి.ఎ. జి.జె.డబ్ల్యు.ఎ. హైస్కూలు సీతంపేట, కొట్టగుడ పాఠశాలలకు పురస్కారాలందించారు. క్రీడాభివృద్ధికి విశేషకృషి చేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు మూపాల శ్రీను, ఎవాల గణేష్, ఎం .చిన్నా రావు, కోదండమణి, వి.పుష్పానందం, ఎస్. ఉమామహేశ్వ రరావు, పి.సూరుపునాయుడు, పి. చంద్రమోహన్, ఎస్. దాలయ్య, ఎం .వెంకటేశ్వరావులను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వేంకటేశ్వర రావు, జిల్లా వృత్తి విద్యా శాఖ అధికారి డి. మంజుల వీణ, , గ్రామీణ నీటి సరఫరా విభాగం ఈఈ ఓ.ప్రభాకర రావు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ప్రెసిడెంటు రామకృష్ణ, సెక్రటరీ ఎం.మురళీకృష్ణ, గాంధీ, కె.తిరుపతిరావు, ప్రభుత్వ హైస్కూలు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** నేడు భారత హాకీ క్రీడాకారుడైన దివంగత ధ్యాన్ చంద్ సూచకంగా ఆయన పుట్టిన రోజైన ఆగష్టు 29 న జాతీయ క్రీడా దినోత్సవంను జరుపుకోవడం పరిపాటిగా వస్తుంది అని, ఈ దినోత్సవమును భారతీయ క్రీడాకారులు అంతా ప్రతి సంవత్సరం వేడుకగా జరుపుకుంటారని అందులో భాగంగానే సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ దినోత్సవమున జిల్లా పరిధిలో గల ఉత్తమ క్రీడాకారులకు, శిక్షకులకు అవార్డులు ఇచ్చి గౌరవించే మహోన్నతమైన కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసిన జిల్లా సమగ్ర క్రీడా సంస్థ సభ్యులకు ధన్యవాదములు తెలియచేసిసు కుంటున్నాము అని కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలియచేశారు. ఎంతో బిజీగా ఉన్నప్పటికీ తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాము అని జిల్లా క్రీడా సాధికార సమస్త అధ్యక్షులు, సభ్యులు తెలియచేశారు.

# వినాయక చవితి పూజలపై ఆంక్షలు విధించరాదు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు సోము వీర్రాజు కి ఆదేశాల మేరకు మరియు పార్వతిపురం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు దారపురెడ్డి శ్రీనివాసరావు సూచనల మేరకు ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం వినాయక చవితి పూజా విధానాలపై తీసుకున్నటువంటి ఆంక్షలులో సడలింపు ఇవ్వాలని ఎప్పటి లాగానే గణపతి నవరాత్రుల పూజలు హిందువుల యొక్క భావాలకు ఆచార సాంప్రదాయాలకు అనుగుణంగా జరుపుకొనుటకు అవకాశాలు కల్పించాలనిసోమవారం నాడు స్థానిక ఉప తాసిల్దార్ వారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్వతీపురం మండల అధ్యక్షులు రొంపిల్లి తిరుపతిరావు మండల ఉపాధ్యక్షులు మువ్వల శంకర్రావు మరో ఉపాధ్యక్షులు యోగి రెడ్డి ఈశ్వరరావు మండల కార్యదర్శి కార్యవర్గ సభ్యులు రొంపిల్లి లక్ష్మణరావు పార్వతీపురం టౌన్ అధ్యక్షులు అల్లూరి పేర్రాజు సెక్రెటరీ టి చంద్రశేఖర్ పార్వతీపురం మన్యం జిల్లా యువ మోర్చా అధ్యక్షులు కేం దిల్లేశ్వరరావు పార్వతీపురం మన్యం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పల్లెం కనకారావు పాల్గొడం జరిగింది.

# గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** తెలుగు అధునిక భాషావేత్త గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సంధర్భంగా "తెలుగు భాషా దినోత్సవం" సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టరు ఒ. ఆనంద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా పర్వతాల పేట గ్రామంలో జన్మించిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారు తెలుగుబాషాభివృద్ధికి విశేషకృషిచేసారని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా వాసిగా వ్యవహారిక భాషా ఉద్యమానికి ముఖ్యంగా సవర, గిరిజన బాషల అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషిచేసారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తెలుగు భాషను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన విశ్రాంత ఉపాద్యాయులు మరియు కవులు తెలుగుబాషాభివృద్ధికి కృషిచేసిన బెళగం భీమేశ్వరరావు, చింతా అప్పలనాయుడు లను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు భావన, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, జిల్లా అధికారులు, కలెక్టరు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టాలు ఇచ్చిన గిరిజనులకు ఆన్లైన్‌లో నమోదు చేయాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పట్టాలు ఇచ్చిన గిరిజన భూములు కు ఆన్లైన్ లో నమోదు చేయాలనీ ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా కమిటీ కార్యదర్శి కద్రక రామస్వామి కోరారు.రావికోన పంచాయితీ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో సోమవారం పార్వతీపురం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి అనంతరం తహశీల్దార్ ఎన్ శివన్నారాయణ కి వినతిపత్రం అందజేశారు.గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కద్రక రామస్వామి మాట్లాడుతూ పట్టాలిచ్చిన గిరిజనులకి పట్టాలు ఆన్లైన్లో చేయాలని, సర్వే చేసి అర్హులుగా ఉన్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని, అలాగే పెత్తందారులు ఆక్రమించుకున్న భూములు విచారణ జరిపించి గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని అన్నారు.ఈ కార్య క్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు గొర్లి వెంకటరమణ పార్వతీపురం పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు సంచాన ఉమా బలరాం, వెంకయ్య, కళ్యాణి, చిలకమ్మ చంటి, గణేష్ మరియు పెద్ద ఎత్తులో గిరిజనులు పాల్గొన్నారు.

# పార్వతీపురం మండలం జిల్లా అధ్యక్షుడిగా గడ్డేయ్య




**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర ప్రదేశ్ ఎడిటర్స్ రిపోర్టర్స్ యూనియన్ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులుగా గొర్లె గడ్డయ్య (సహస్ర దినపత్రిక ఎడిటర్) రాష్ట్ర అధ్యక్షులు చొప్పరపు సాంబశివ నాయుడు నియమించారు. విజయవాడ మాచినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సులో ఎన్నుకోబడ్డ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గొర్ల గడ్డయ్య మాట్లాడుతూ నాపై పెట్టుకున్న నమ్మకాన్నితో రాష్ట్ర కమిటీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు గా నియమించడం రాష్ట్ర కమిటీ కి అభినందనలు తెలియజేశారు. బాధ్యతతో యూనియన్ లో ముందుకు తీసుకు వెళ్లే ఎడిటర్స్ మరియు రిపోర్టర్స్ యొక్క సమస్యలపై పోరాడుతామన్నారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై ఐక్యమత్యంతో పోరాడి పరిష్కారం చేసుకుంటావని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎడిటర్ మరియు రిపోర్టర్లు పాల్గొన్నారు.

# లలిత కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో స్థానిక శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ చెలికాని భావనరావు సదా సభన్ లో పురుహూతిక లలిత కళా పరిషత్ వారి ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పిల్ల సత్యనారాయణ శిష్య బృందం చే నాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ వెంకట్ రెడ్డి వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పురుహూతికా లలిత కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.వి.ఎస్.ఎస్ ప్రసాద్, డాక్టర్ వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి అని ఆయన ఈ జయంతి ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ప్రజలు పాటిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేపూడి శంకర్రావు, వారణాసి కామేశ్వర శర్మ, కొండి వెంకటలక్ష్మి, రేగళ్ళ నీలకంఠం శర్మ, అప్పారావు, నోరి బలరామకృష్ణ, చక్రధర్, బుల్లి ప్రసాద్ ,తటవర్తి సుబ్బారావు, బి. రాజ్ కుమార్, విద్యార్థులు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ దొరికిన పులస.. ఈసారి మరింత ఎక్కువ ధర!



గోదావరిలో పులస చేపల ప్రవాహం కొనసాగుతోంది. నది కి ఎదురీదుతూ వస్తున్న చేపలు జాలర్ల వలకు చిక్కుతూ వారి పంట పండిస్తున్నాయి. యానాం మార్కెట్లో గతవారం రెండు కిలోల బరువున్న పులసను రూ.19 వేలకు నాటి పార్వతి అనే మహిళ దక్కించుకుని, అనంతరం భైరవపాలేనికి చెందిన వ్యక్తికి దానిని రూ. 20 వేలకు అమ్మేశారు. తాజాగా అంతే బరువున్న చేపకు అంతకుమించిన ధర పలికింది.

ఓ మత్స్యకారుడి వలకు చిక్కిన రెండు కిలోల బరువున్న పులసను నిన్న సాయంత్రం స్థానిక రాజీవ్ బీచ్‌లోని వేలం కేంద్రం వద్ద వేలం వేశారు. పొన్నమండ రత్నం అనే మహిళ దానిని రూ. 22 వేలకు కొనుగోలు చేసింది. అనంతరం దానిని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లికి చెందిన వెంకటేశ్వర్లు రూ. 23 వేలకు కొనుగోలు చేశారు.

# స్పందనకు హాజరుకాని అధికారులపై చర్యలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టరు ఒ. ఆనంద్, సబ్ కలెక్టరు భావన ప్రజలనుండి వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలను సంబంధిత జిల్లా అధికారులకు నేరుగా అందజేసి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని , స్పందన ప్రజల హృదయ స్పందనగా భావించి వాటి పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. అర్జీదారులతో సంబంధిత అధికారులు నేరుగా మాట్లాడాలని తద్వారా వారి సమస్య పూర్తిగా అర్థం అవుతుందని, ప్రతి సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సంయుక్త కలెక్టరు ఒ. ఆనంద్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్పందన కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వినతులు అందజేసారు. 118 వినతులు అందాయి.

కొమరాడ మండలం కొత్త కల్లి కోట గ్రామం సర్పంచ్ డి.మురళీకృష్ణ మరియు గ్రామస్తులు తోటపల్లి ప్రాజెక్ట్ వలన పంటలు ముంపుకు గురవుతున్నాయని అధికారులతో వాస్తవ పరిస్థితిని అంచిన వేసి ప్రభుత్వం నుండి పంట నష్ట పరిహారం అందించాలని వినతి పత్రం సమర్పించారు.

సాలూరు మండలం కుద్దాడ వలస గ్రామంలో ఆశ వర్కర్ లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామానికి ఆశా వర్కర్ నియమించాలని గ్రామ వాలంటీర్ మరియు శ్రీదేవి వినపత్రం అందజేశారు.

బంటు వాని వలస గ్రామం పార్వతీపురం మండలం తోటపల్లి ప్రాజెక్ట్ నిర్వాసితులు ఓలేటి గౌర్నాయుడు పునరావాస భాగంగా 18 సంవత్సరాలు నిండిన యువకులకు వేరుగా ఇల్లు పట్టాలు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.

రావు పల్లి గ్రామం గరుగుబిల్లి మండలానికి చెందిన జి.కురమయ్య దివ్యాంగుడు మూడు చక్రాల వాహనం ఇప్పించవలసిందిగా కోరారు.

దేవుపల్లి గ్రామం బోండా పల్లి మండలం చెందిన డి.కృష్ణ ROFR పట్టాలు ఎస్టీ వాళ్లకి ప్రభుత్వం వారు ఇచ్చిన భూమికి హద్దులు కేటాయించు నిమిత్తం సప్లయి చేసిన సర్వే స్టోన్స్ బకాయిలు ఐ.టి.డి.ఏ వారినుండి ఇప్పించవలసిందిగా కోరుతూ వినతిపత్రం అందించారు.

బలిజిపేట మండలం వెంగళ రామపురం గ్రామం నకు చెందిన గుంపు సత్యనారాయణ మరియు గ్రామస్తులు వెంగళరామపురం రెవెన్యూ పరిధిలో ఉన్న భూమికి రైతు వారి పట్టాలు ఇప్పించవలసిందిగా కోరుతూ కోరారు.

పార్వతీపురం పట్నానికి చెందిన గౌరీ శంకర్రావు వెంకంపేట గ్రామంలో ఖాతా నెంబర్ 81 సర్వేనెంబర్ 22.2 య.0.20 సెంట్లు స్థలం ఆక్రమణ కారణంగా సర్వే చేయాలని దరఖాస్తు పెట్టుకున్నారు.

సీతానగరం మండలం గాదలవలస గ్రామంనకు చెందిన ఏ.మంగమ్మ వైయస్సార్ చేయూత పథకానికి అర్హురాలినని, కాని అనర్హురాలనని చూపిస్తున్నారని, కావున ఎంక్వయిరీ చేసి వైయస్సార్ చేయూత పథకం మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు.

పార్వతిపురం మండలం తాళ్ల బురిడీ గ్రామానికి చెందిన బి.కుమారి నా యొక్క భూమి ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేయలేని కారణంగా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు రావడం లేదని భూమిని ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయాలని దరఖాస్తు పెట్టుకున్నారు.

బలిజిపేట మండలం బర్లి గ్రామానికి చెందిన టీ.తవిటి నాయుడు గత రెండు సంవత్సరాలుగా రేషన్ కార్డ్ కొరకు తిరుగుతున్నానని ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు ఏమి రావడం లేదని కొత్త రేషన్ కార్డు యిప్పించవలసినదిగా దరఖాస్తు చేసుకున్నారు.

గరుగుబిల్లి మండలం కర్రివలస గ్రామం చెందిన రేగిడి లక్ష్మి గత రెండు సంవత్సరాలుగా వితంతు పెన్షన్ ఆగిపోయిందని మరల వితంతు పెన్షన్ పునరుద్ధరించవలసినదిగా వినతిపత్రం అందజేసారు.

# ఘనంగా తెలుగు భాష దినోత్సవం వేడుకలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** స్థానిక పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని వేడుకలు ఘనంగా నిర్వహించామని ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు అన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గిడుగు రామ్మూర్తి గ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.

కళాశాల తెలుగు అధ్యాపకులు శ్రీమతి కే. శాంతి, సిహెచ్. చంద్రశేఖర శర్మ లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజుతెలుగు ను గ్రాంథిక భాష నుంచి వ్యవహారిక భాషలో వాడుకలోనికి తీసుకువచ్చే ఉద్యమాన్ని ప్రారంభించిన గిడుగు గారిని స్మరిస్తూ నివాళులర్పించారు. కళాశాల హిస్టరీ లెక్చరర్ ఎస్ భాస్కరరావు, లైబ్రేరియన్ ఐ.వి. విజయలక్ష్మి లు గిడుగు రామ్మూర్తి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. కళాశాల తెలుగు లెక్చరర్ కే. శాంతి తెలుగులో మంచి పద్యాలను, తెలుగు తల్లిని స్మరిస్తూ పాటలను పాడి విద్యార్థులను అధ్యాపకులను అలరించారు ఈ సభలో విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు లు ఎస్. భాస్కరరావు , పివి సత్యానంద్, డి తవిటి నాయుడు ఇతర లెక్చరర్లు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ మరియు వీడియో గ్రాఫర్ వెల్ఫర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** మండలం ఫోటోగ్రాఫర్ మరియు వీడియో గ్రాఫర్ వెల్ఫర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక సూర్యరాయ గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గం కొరకు ఎన్నిక నిర్వహించడం జరిగినది. ఈ యొక్క సమావేశంలో సభ్యులు అధ్యక్షులుగా ఆర్ లోవరాజును, ఉపాధ్యక్షులుగా ఎస్ రమణమూర్తిని, కార్యదర్శిగా ఎం శివశంకరిని ,జాయింట్ సెక్రటరీగా ఎస్ నానిని ,ట్రెజరర్ గా వి తరుణ్ణ్ ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులందరి కలిపి పూలమాలతో సత్కరించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు మాట్లాడుతూ మా అందరి మీద నమ్మకం ఉంచి మాకు అప్పగించిన బాధ్యతలను మేము చేస్తామని అలాగే ఫోటోగ్రఫీ మరియు వీడియో గ్రాఫర్స్ సంఘ కుటుంబ సభ్యులంతా మాకు సహకరించాలని, మీ సహకారంతో ముందున్న రోజుల్లో సంఘ అభివృద్ధికి మేము అందరం కలిసి పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు స్వీకరణ




**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పట్టణ మున్సిపల్ కమిషనర్ గా జాగరపు రామ అప్పల నాయుడు బాధ్యతలను స్వీకరించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ప్రణాళికాబద్ధంగా గ్రామ, వార్డుల పారిశుద్ధ్య మెరుగుకు, స్వచ్ఛతగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈయన శ్రీకాకుళం జిల్లా కార్పొరేషన్ సహాయ కమీషనర్ గా పనిచేసి పార్వతీపురం మన్యం జిల్లాకు మున్సిపల్ కమిషనర్ గా వచ్చారు.

## పులపా మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో 1500 మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ




**విజయనగరం:** ఇ రోజు ఉత్తరాంధ్ర జిల్లాల భవాని పీఠం అధ్యక్షులు పులపా మల్లేశ్వర రావు గారి ఆధ్వర్యంలో విజయనగరం కోట దగ్గర వినాయక చవితి సందర్భంగా ప్లాస్టిక్ నిర్మూలనకు మట్టి వినాయకులను సుమారుగా 1500 ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇనుగంటి రాకేష్ శర్మ పాల్గొని భక్తులకు వినాయక ప్రతిమలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రాకేష్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వినాయక చవితి పండగలకు ఆంక్షలుపెట్టడం తగదని హిందువుల మనోబావలు దెబ్బతినే అవకాశం ఉంటుందని అందుచేత ప్రభుత్వంపునరాలోచన చేయాలని కోరారు. కార్యక్రమం లో చిన్నారావు, అప్పలరాజు, బాలకృష్ణ, అప్పలనాయుడు, దొర,పోలయ్య, చెంచల రవి, రజకామేశ్వరరావు,ద్వారకా వాసు,సన్యాసి రావు గురుభవనిలు బ్రాహ్మణ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా రవాణా వాహనంలో జివిఎంసి కార్యాలయానికి చేరుకున్న నగర మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కాలుష్య నియంత్రణలో భాగంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోనికి ఎటువంటి వాహనాలకు అనుమతి లేనందున నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సోమవారం ఉదయం ఆరిలోవ లోని క్యాంప్ ఆఫీస్ నుండి నడుచుకుంటూ అక్కడకు దగ్గరలో ఉన్న బస్టాప్ కి చేరుకొని బస్సులో ప్రయాణించి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని స్పందన కార్యక్రమం నిర్వహించి అనంతరం బస్సు లో తమ క్యాంప్ ఆఫీస్ కు చేరుకున్నారు.

**వి-శాఖ సమాచారమ్**
**చదవండి చదివించండి**
**సెల్: 9393949345**
**8247526179**

## ప్రజలందరినీ కలిసి, ప్రతీ సమస్యకూ పరిష్కారం చూపుతున్న ప్రభుత్వం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** అర్హులు అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును తెలుసుకుని ప్రజల దీవెనలు పొందేందుతున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలి అని గడప గడపనా కోరుతున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం పురపాలక సంఘంలో గడప గడపనా తిరుగుతూ ప్రజలను కలుస్తూ వారికి అందుతున్న పథకాలపై ఆరా తీస్తూ వారి వద్దనుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు.పార్వతీపురం అర్బన్: ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో పార్వతిపురం పురపాలక సంఘం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న క్రమంలో సోమవారం గడి వీది కాలనీ 1వ సచివాలయం, 2వ వార్డు పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణీ, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, 2వ వార్డు స్థానిక నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి, తిలకం దిద్ది, హారతులు పట్టి ఘనంగా ఆహ్వానం పలకడం జరిగినది. అనంతరం గడి వీది వద్ద నుంచి ఎమ్మెల్యే , ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి నేరుగా ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్లి వారికి జగన్ గారి వైసీపీ ప్రభుత్వం ఈమూడెళ్ళ పరిపాలనా కాలంలో అందచేసిన సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరాతీస్తే, అర్హులు అందరికీ పథకాలు అందుతున్నదీ లేనిదీ తెలుసుకుని అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకున్న వారి వివరాలు తెలుసుకుని వాటిని నమోదు చేయించి వారికి రానున్న కాలంలో అర్హత మేరకు ఆయా పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు కాలనీ వీధులలో గల సమస్యలను సహితం అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గడప గడపనా ఆడపడుచులు ఎమ్మెల్యే కి నుదుటిన కుంకుమ బొట్టు పెట్టి, హారతి పట్టి నిండు మనసుతో ఎమ్మెల్యే నీ, సీఎం ని దీవించగా వారందరికీ ఎమ్మెల్యే ఇదే ప్రేమాభిమానాలు చూపించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని నిండు మనసుతో దీవించి మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేస్వరరావు, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవి కుమార్, ఏ ఏం సి వైస్ చైర్మన్ వి శంకర్రావు, మండల పార్టీ అధ్యక్షులు బి రమేష్, స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ వార్డుల గౌ, కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కోఆప్షన్ సభ్యులు, ఏఎంసి డైరెక్టర్లు, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టులు సామాజిక బాధ్యతతో మెలగాలి




జర్నలిస్టులు రాణించడంలో ఎప్పటికప్పుడు అవసరమైన మెళకువలను అమలు చేస్తూనే అంకిత భావంతో వృత్తిలో పాటిస్తూండాలని ఆచార్య నాగార్జున యూనివర్శిటీ పూర్వ ఉప కులపతి ఆచార్య బాల మోహన్ దాస్ అభిప్రాయపడ్డారు. ఆదివారం అల్లూరి సీతారామజరాజు స్మారక విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో స్మార్టు సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన ఒక రోజు పునఃశ్చరణ తరగతులులో ఆచార్య వి. బాలమోహన్ దాస్ మాట్లాడుతూ పలు అంశాలను ప్రస్తుతించారు. జర్నలిస్టులకు సమయపాలన అవసరమని చెప్పిన ఆయన ఇంకా నేర్చుకోవాలనే జిజ్ఞాసను కలిగి ఉండాలన్నారు. ఆచరణలో అమలు చేసుకుని స్వీయ వృద్ధిని సాధించుకోవాలన్నారు. రాసే వార్తా కథనాలు, న్యూస్ అన్ని పత్రికల్లోనూ ఒకే రీతిగా ఉండకూడదనీ చెప్పారు , అలా ఉంటే కాపీ న్యూస్ పాఠకులు భావించే అవకాశం ఉందన్నారు. ఎప్పటికప్పుడు తమను సాంకేతికత పరంగా వృద్ధి చేసుకోవాలని సూచించారు. స్మార్ట్ సిటి రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ చాలా కాలంగా అనుకుంటున్న వర్కింగ్ జర్నలిస్టులకు పునశ్చరణ తరగతులు ఎస్ఎస్ఆర్ సహకారంతో నిర్వహించినట్లుగా చెప్పారు. ఈ వర్కు షాప్ నిర్వహణ సాటి జర్నలిస్టుగా, నిర్వాహక సంస్థ వ్యవస్థాపకునిగా తనకెంతో సంతృప్తిని ఇచ్చిందని చెప్పారు. భవిష్యత్తులో జర్నలిస్టులకు విధి నిర్వహణలో నైపుణ్యాలనూ, మెళకువలనూ తెలిపే వర్కుషాపుల నిర్వహిస్తామన్నారు. సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు పునఃశ్చరణ తరగతులు నిర్వహించడం ప్రభుత్వం చేసినట్లుగా బంగారు అశోక్ కుమార్ రూపొందించారన్నారు. నెల రోజుల కృషి ఫలితం ఇందులో ఉందన్నారు. నిధుల సమీకరణ మొదలు అనేక ప్రయాశలకు ఓర్చి అధ్యక్షులు అశోక్ కుమార్ వహించిన పాత్ర. విజయం వర్ణించలేనిదన్నారు.

**నూరు శాతం ప్రయోజనాత్మక వర్కుషాప్:**

ఒక రోజు కార్యశాలలో పలువురు జర్నలిజం ఉద్దండులు తమ ప్రజ్ఞాపాటవాలతో చైతన్య దీప్తిలుగా నిలిచారు. అయిదు అంశాల్లో అయిదుగురు ఉద్దండులైనా లబ్ధప్రతిష్టులతో నిర్వాహకులు ఏర్పాటు చేసిన గెస్టు లెక్చర్స్ ప్రతి జర్నలిస్టుకూ తమ రంగంలో కొత్త ఉత్సాహాన్ని మార్గదర్శకత్వంను నింపింది. తొలుత ప్రారంభ ఉపన్యాసం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం శ్రీకాకుళం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ రెడ్డి తిరుపతిరావు వార్త రచన, చట్ట నింబంధనలు, క్రైం న్యూస్ సోషల్ మీడియాలో ఎదురవుతున్న సవాళ్లపై ప్రసంగించారు. జర్నలిజం బోధకులు, సామాజిక పరిశోధకులూ, నవ రచయిత డాక్టర్ జికెడి ప్రసాద్ తెలుగు జర్నలిజం నూతన ఆవిష్కరణలు అంశంపైనా, విజయవాడ నుంచి వచ్చిన సీనియర్ పాత్రికేయులు బి.నగేష్ ఎలక్ట్రానిక్ మీడియాకు వార్తలు రాయడం ఎలా, సవాళ్ల పరిష్కారాలు అంశంపై విశ్లేషనాత్మక ప్రసంగం చేశారు. వార్త రచనలో నూతన పోకడలూ పత్రికలు, టెలివిజన్ మీడియాలపై ప్రభావం అంశం పై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం, శ్రీకాకుళం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ జి. లీలా వర ప్రసాదరావు ప్రసంగించారు. చివరిగా వార్తలు సేకరణ, రచన, భాష, పత్యేక విభాగాలు (బీట్) అంశంపై విశాఖపట్నం రచయిత, సీనియర్ పాత్రికేయులు ఎన్ నాగేశ్వర రావు (ఎన్ఎన్ఆర్ఆ) వివరించారు. అనంతరం బాదంగీర్ సాయి వంటి జర్నలిస్టులు తమ ప్రస్థానం గురించి వివరించారు. కార్యక్రమం నిర్వహణలో కార్యవర్గ సభ్యులూ భాగం అయ్యారు. ఏకబిగిన సాగిన ఈ వర్కుషాప్ లో పాల్గొన్న పాత్రికేయులకు సర్టిఫికేట్లను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి. విజయలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరమైన వార్తల ప్రజెంటేషన్ తీరు తెన్నులు పాటించాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు.

## అసంపూర్తిగా వదిలేసిన గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను వెంటనే పునః ప్రారంభించాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** కొమరాడ మండల కేంద్రంలోగల బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలను పనులు ప్రారంభించాలని సి పి యం పార్టీ కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి డిమాండ్ చేసారు. కలెక్టర్ కార్యాలయంలో ఐటీడీఏ ఇన్చార్జి పీవో అనందరావుకి గ్రీవెన్స్ కి సమస్యలు తో కూడిన వినతిపత్రం అందజేశారు.ఐటీడీఏ ఇన్చార్జి పివో ఆనందరావు స్పందించి ఐటీడీఏ ఈ ఈ శాంతి ఈశ్వరావు పిలిపించి ఈ సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు రన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండల కేంద్రంలో గల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను గడిచిన ఐదు సంవత్సరాల కాలంగా అసంపూర్తిగా నిర్మించి పూర్తి చేయకున్నా నిలుపుదల చేశారని కావున వెంటనే గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను పూర్తిచేసి గిరిజన విద్యార్థులను ఆదుకోవాలని కోరారు.సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రీవెన్ లొ ఐటీడీఏ ఇన్చార్జి ఆనందరావుగకి వినతిపత్రం అందించమన్నారు. పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో గల గిరిజన బాలికల బాలుర ఆశ్రమ పాఠశాలకు కోట్లాది డబ్బులు ఖర్చు పెట్టినపుడు గూడా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను అసంపూర్తిగా గాను పూర్తిస్థాయిలో రోడ్డు సౌకర్యం లేకుండా పోయిందిన్నారు. ఐదు సంవత్సరాల కాలంగా వదిలేయడం చాలా అన్యాయమని ఇప్పటికే అక్కడ 30 శాతం పని చేశారని మిగతా 70 శాతం పనులు కోసం గడిచిన ఐదు స 0వత్సరాలుగా పని చేయకుండా వదిలివేయడంతో ఆ ఆశ్రమ పాఠశాల లొ పనిచేసిన వరకు పూర్తిగా పాడయ్యే పరిస్థితి ఉందన్నారు.వెంటనే గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల పనులు ప్రారంభించి గిరిజన విద్యార్థులను అన్నివిధాలుగా ఆదుకోవాలనిఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కోరుతున్నామన్నారు.

## నియామకాల్లో రిజర్వేషన్లు కల్పించాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ఏకలవ్య పాఠశాలల్లో జరుగుతున్న ఉపాధ్యాయులు నియామకాల్లో రూల్ అఫ్ రిజర్వేషన్లు కల్పించాలని గిరిజన సంక్షేమ సంఘం, నిరుద్యోగ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, తాడంగి సాయిబాబు, ఆరికా ప్రభాకర్ డిమాండ్ చేసారు.ఈమేరకు జిల్లా జాయింట్ కలెక్టర్, పార్వతీపురం ఐటీడీఏ పీఓ ఓ.ఆనంద్ కు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాలల్లో జరుగుతున్న గెస్ట్ ఉపాధ్యాయుల నియామకాల్లో రిజర్వేషన్లు అమలు లేకపోవడం చాలా అన్యాయం అన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎటువంటి ఉద్యోగ నియామకాలు అయినా రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని స్పష్టం చేసారు.

గిరిజన ఏకలవ్య నియామకం లో గిరిజన అభ్యర్థులకు కనీసం 10 శాతం పోస్టులు గిరిజన అభ్యర్థులకు ఇవ్వాలని కోరారు.

## ప్లాస్టిక్ నిషేధం పేరుతో ఫ్లెక్సీలు నిషేదించడం సరైన విధానం కాదు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ప్లాస్టిక్ నిషేధం పేరుతో ఫ్లెక్సీలను నిషేధించడం సరైన విధానం కాదని సిపిఎం నాయకులు గొర్లి వెంకటరమణ, పాకల సన్యాసిరావు, బి వి రమణ, సంచాన ఉమామహేశ్వరరావు విమర్శించారు. సోమవారం పార్వతీపురంలో వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధాన్ని సీపీఎం సమర్ధిస్తుందని కానీ నిబంధనల ప్రకారం రీసైక్లింగ్(పునర్వినియోగానికి)కి పనికిరాని 100 మైక్రాన్ల లోపు ఉన్న ప్లాస్టిక్ వస్తువులను మాత్రమే నిషేధించాలని నిబంధనలు ఉన్నప్పటికీ పార్వతీపురం మున్సిపల్ యంత్రాంగం పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించడానికి సిద్ధపడటం సరైన విధానం కాదని విమర్శించారు, ప్రపంచం వ్యాప్తంగా ఇనుము ఇతర లోహపు వస్తువులకు ప్రత్యామ్నాయంగా ప్లాస్టిక్ వినియోగం పెరిగిన తర్వాతే సామాన్య ప్రజలకు అనేక వస్తువులు అందుబాటులోకి వచ్చాయని, అందువల్ల ప్లాస్టిక్ కి ప్రత్యామ్నాయం కోసం పరి శోధనలకు పాలకులు ప్రోత్సాహం అందించాలని డిమాండ్ చేసారు... సామాన్యుడు నుండి పెద్ద పెద్ద వ్యాపారస్తుల వరకు ఫ్లెక్సీ బ్యానర్లను ఉపయోగించే పరిస్థితి వున్నదని,ఇటువంటి పరిస్థితులలో రీ సైక్లింగ్ కు ఉపయోగపడే 130-150 మైక్రాన్ల కలిగి ఉన్న ఫ్లెక్సీ లను నిషేధపు జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ ను నిషేధించే క్రమంలో ప్రత్యామ్నాయ వనరులను అభివృద్ధి పరచాలని, ప్లాస్టిక్ రీసైక్లింగ్ టెక్నాలజీని మున్సిపల్, మండల స్థాయి వరకు అభివృద్ధి చేయాలని,అప్పుడే ప్లాస్టిక్ నిషేధం యొక్క ఫలితాలు సమాజంపై ఉంటాయని అన్నారు...ప్రభుత్వాలు ఇలాంటి విధాన నిర్ణయాలు చేసినప్పుడైనా పూర్తిస్థాయిలో సమగ్ర పరిశోధన చేసి లాభనష్టాలు బేరీజు వేసుకొని నిర్ణయాలు చేయాలని హితవు పలికారు... ప్రత్యామ్నాయం చూపించకుండా సామాన్య ప్రజలపై భారాలు వేయడం సరైంది కాదని,ఫ్లెక్సీ బ్యానర్స్ నిషేధం విషయంలో అధికారులు అత్యుత్సాహాన్ని విడనాడి నిబంధనలను కచ్చితంగా పాటించాలని డిమాండ్ చేశారు..లేనియెడల ఫ్లెక్సీ బ్యానర్లు తయారు చేసే వ్యాపారస్తులు, వినియోగదారుల తో కలిసి ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

## విదేశీ విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జగనన్న విదేశీ విద్యా దీవెన పథకంకు అర్హులైన వారు సెప్టెంబరు 30వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా బి.సి.సంక్షేమ శాఖ అధికారి ఎస్.సింహాచలం తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. 2022 - 23 విద్యా సంవత్సరానికి అర్హత కలిగిన బి.సి., ఈ.బి.సి, కాపు విద్యార్థులు సెప్టెంబర్ 30 వ తేది లోపు (https://jnanabhumi.ap.gov.in) వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షల లోపు కలిగి ఉండి విదేశీ విద్య అర్హత పరీక్షలో స్కోరు సాధించిన వారు పథకానికి అర్హులని ఆయన వివరించారు. విదేశాలల్లో పిజీ., పి.హెచ్.డి., ఎం.బి.బి.ఎస్ చదువుకోవచ్చని, టాప్ 100 విశ్వవిద్యాలయాల్లో ర్యాంకులు సాధించి ఆయా విశ్వవిద్యాలయానికి ఎంపికైన వారికి వంద శాతం ట్యూషన్ ఫీజు, 101 నుండి 200 లోపు ర్యాంకు గల విశ్వవిద్యాలయాల్లో ఎంపికైన వారికి రూ. 50 లక్షలు లేదా 50% ట్యూషన్ ఫీజు (ఏది తక్కువ ఐతే అది) ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కుటుంబంలో ఒకరికి మాత్రమే వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. వివరాలకు 9395397192 ఫోన్ నంబరుకు సంప్రదించవచ్చని ఆయన అన్నారు.

## సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు సుప్రీంకోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ:** సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆయన నటించిన 100వ సినిమా 'గౌతమిపుత్ర శాతకర్ణి' సినిమాకు పన్ను రాయితీ తీసుకొని కూడా టికెట్ రేట్లు తగ్గించలేదని సినీ ప్రేక్షకుల వినియోగదారుల సంఘం పిటిషన్ దాఖలు చేసింది. పన్ను రాయితీ ప్రయోజనాలను ప్రేక్షకులకు బదలాయించలేదని వెల్లడించింది.దీంతో పన్ను రాయితీ పొందిన డబ్బు మొత్తాన్ని తిరిగి ప్రభుత్వానికి రికవరీ చేయాల్సిందిగా పిటిషన్‌లో విజ్ఞప్తి చేసింది. ఈ కేసు విచారించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి. వై.చంద్ర చూడ్ ధర్మాసనం.. వివరణ ఇవ్వాల్సిందిగా సినీ నటుడు బాలకృష్ణ, సహా ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది.



# సరికొత్త ఆల్టో కె10ని పరిచయం చేయబోతున్న మారుతి సుజుకి

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ ఈరోజు సరికొత్త ఆల్టో కె10ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. గర్వం, విశ్వాసం మరియు విశ్వసనీయతకు నిజమైన చిహ్నమైన సరికొత్త ఆల్టో కె10 ఇప్పుడు సరికొత్త డిజైన్, విశాలమైన ఇంటీరియర్స్, మెరుగైన పనితీరు, సౌలభ్యం, భద్రత, సౌలభ్యం మరియు కనెక్టివిటీ ఫీచర్లలో అందుబాటులో ఉండబోతోంది.

IndiaKiChalPadi అనే ట్యాగ్‌లైన్‌తో ప్రారంభించబడిన సరికొత్త ఆల్టో కె10 తన 22 సంవత్సరాల అసమానమైన ప్రయాణంలో మిలియన్ల మంది కస్టమర్‌లను వాహనదారులను చేసిన తర్వాత మరోసారి స్టైల్‌గా టేకాఫ్ అవ్వడానికి సిద్ధంగా ఉంది. ఈ రోజు వినియోగదారులు నమ్మకంగా, సంతృప్తిగా మరియు సుఖంగా ఉండాలని కోరుకుంటారు, సరికొత్త ఆల్టో కె10 కస్టమర్‌లకు మెరుగైన జీవితాన్ని అందించే ఒక మంచి వాహనం. మరింత శక్తివంతమైన మరియు సమర్థవంతమైన నెక్స్ట్-జెన్ K-సిరీస్ 1.0 లీటర్ డ్యూయల్ జెట్, డ్యూయల్ VVT ఇంజన్, విశాలమైన క్యాబిన్, ఆధునిక ఫీచర్లు, సమకాలీన డిజైన్ మరియు నమ్మకమైన యుక్తితో, సరికొత్త ఆల్టో కె10 నగర జీవితంలో రోజురోజుకు ఉత్పన్నమయ్యే అనేక అవసరాలను అత్యంత సులభంగా తీరుస్తుంది.

సరికొత్త ఆల్టో కె10ని పరిచయం చేస్తూ, మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ, శ్రీ హిసాషి టేకుచి మాట్లాడుతూ, "ఆల్టో సంవత్సరాలుగా కొత్త అప్‌గ్రేడ్‌లతో తన ఆకర్షణను పెంచుకుంటూ వచ్చింది మరియు యువ భారతదేశం యొక్క మారుతున్న ఆకాంక్షలకు సరిపోయే విధంగా అభివృద్ధి చెందిన దిగ్గజ బ్రాండ్‌కు ఇది నిదర్శనం. 4.32 మిలియన్లకు పైగా భారతీయ కస్టమర్ల హృదయాలను కైవసం చేసుకున్న ఆల్టో, తన అత్యుత్తమ 22 సంవత్సరాల ప్రయాణంలో వరుసగా 16 సంవత్సరాల పాటు దేశంలో అత్యధికంగా కొనుగోలు చేయబడిన కారుగా నిలిచింది.

# ప్రభుత్వ స్థలాలను ప్రజా అవసరాల కోసం వినియోగించాలి

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ జిల్లా చిట్టివలస ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాల్లో చాలావరకు కొంతమంది పెద్దల అన్యాక్రాంతం లో ఉన్నాయి. ఇక మిగిలిన ఒకట్రెండు స్థలాలను ప్రభుత్వం అమ్మివేసి ఖజానా నింపుకోవాలనుకోవడం దుర్మార్గమైన చర్య. గ్రామం మధ్యలో ఉన్న ప్రభుత్వ స్థలాలను ప్రజావసరాల కోసం వినియోగించాలి గానీ, వాటిని అమ్మి వేయాలి అనుకునే నిర్ణయాలు అధినాయకులకు తగదని టీ.డి. పి. పార్లమెంటరీ సెక్రటరీ పిట్టా సురేష్ అన్నారు. భీమునిపట్నం మండలం, చిటివలస గ్రామ సర్వే నెంబరు 50 -5 పార్ట్ లో ఉన్న ప్రభుత్వ భూమి 3 ఎకరాల 57 సెంట్లు ను konugolu.ap.gov.in వెబ్సైట్లో ప్రభుత్వం అమ్మకానికి ఉంచడం ఇక్కడి ప్రజలను ఆందోళనకు గురి చేస్తోందన్నారు.

చిట్టి వలస జూట్ మిల్ మూతపడటం వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కోల్పోయిన వారు వలసలు పోకుండా కొత్తగా పరిశ్రమలు స్థాపించి ప్రోత్సహించడానికి వినియోగించవలసినటువంటి ప్రభుత్వ భూమిని కార్పొరేటు వర్గాలకు సులువుగా కట్టబెట్టి సొమ్ము చేసుకోవాలనుకోవడం సరైన నిర్ణయం కాదని, ఈ ప్రాంత వాసులకు కనీస వసతులతో కళ్యాణమండపం లేదు, బస్ కాంప్లెక్స్ లేదు, విద్యార్థులు చదువుకునేందుకు అవసరమైన కళాశాలలు లేవు, ఎన్నో పతకాలు సాధించిన క్రీడాకారులున్నా, వారిని ప్రోత్సహించడానికి అవసరమైన స్పోర్ట్స్ కాంప్లెక్స్ లేదు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సచివాలయ వ్యవస్థ అధిక శాతం ప్రైవేటు వ్యక్తుల భవనాలకు లక్షల రూపాయలు చెల్లిస్తూ అద్దె ఇల్లల్లోనే ఉన్నాయి, పోలీస్ స్టేషన్ భవనం, అంగన్వాడీ భవనం ఇలా ప్రభుత్వ భవనాలు కూడా ఇక్కడ లేకపోవడం గమనార్హం. వీటన్నిటికీ ఎంతో ప్రభుత్వ భూమి ఉంటే గాని చాలదని,. ఈ ప్రాంత వాసులకు ఇప్పటికే అవసరమైన వసతులు కల్పించడంలో వెనుకంచజలో ఉన్న ప్రభుత్వం, భవిష్యత్తు అవసరాలకు కావలసిన నిర్మాణాలు ఎలా సమకూర్చుకోగలుగుతామనే ఆలోచన లేకుండా ఇక్కడి ప్రభుత్వ స్థలాలను అమ్మకం పెట్టడానికి ఉంచడం సరైనదని స్థానిక అధికార నాయకులు ఎలా భావిస్తున్నారో అర్థం కాని విషయం అన్నారు.



ప్రభుత్వ స్థలాలను కాపాడుకొని భవిష్యత్ తరాలకు ఆశలు చిగురింప చేయాలంటే మన ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం కానీయకుండా, మరెవ్వరూ అమ్మేందుకు ప్రయత్నం చేయనివ్వకుండా అడ్డుకునే బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా యువజన విభాగం నూతన కార్యవర్గం ప్రధాన కార్యదర్శిగా పిల్లల శంకర్ నియమించబడ్డారు. స్థానిక బైపాస్ రోడ్ లో గల సింహాద్రి హోటల్లో జరిగిన ఎన్నికల కార్యక్రమం సంఘ రాష్ట్ర కార్యదర్శి మొల్లి రమణబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ ఎన్నికల్లో అనకాపల్లి నియోజకవర్గ కన్వీనర్ గా జగ్గ అప్పారావు, అనకాపల్లి పట్టణ కమిటీ బొట్ట అప్పారావు, ముమ్మన మహేష్, పి శివకుమార్, సింహా శ్రీనివాస్, తదితరులు ఎన్నుకోబడ్డారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా ఉల్లిపాయల శంకరయ్య , రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు వి లీలా కృష్ణ యాదవ్ ఆదేశాల మేరకు ఈ నూతన కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఉత్తరాంధ్ర జిల్లాలు ఇంచార్జ్. రమణ బాబు సంఘ సభ్యులందరికీ సంఘం కండువాలు వేసి అభినందించారు . నూతన కార్యవర్గం సంఘ పటిష్టతకు కృషి చేయాలి అన్నారు.

అనకాపల్లి జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ సంఘ పటిష్టతకు నూతన కమిటీ సహకారంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మార్టూరు గ్రామంలో సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం ప్రారంభించారు. ఎస్.జి.ఎక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఈ ప్లాంటును అమర్నాథ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్,అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, మార్టూరు సర్పంచ్ కరణం రెవిన్యూ నాయుడు, ఎంపీటీసీ మిద్దె రాజు,కంపెనీ ప్రతినిధులు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరణం మధు, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు పొల్నాటి కాసుబాబు,కరణం నాగేశ్వరరావు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ భార్య పద్మజకు నివాళులు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఆరిలోవ ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ కృష్ణ పాత్రో సతీమణి పద్మజా రాణి పెద్ద కర్మ కార్యక్రమాన్ని 12 వ వార్డు లో గల తన నివాసం వద్ద సోమవారం ఏర్పాటు చేశారు . కార్యక్రమానికి పలువురు సీనియర్ జర్నలిస్టులు , విశాఖ తూర్పు నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు, 12 వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణీ రామన్, రాష్ట్ర సేవాదల్ ప్రధాన కార్యదర్శి సత్తి మందా రెడ్డి, వివిధ పార్టీ నాయకులు , స్థానిక సంఘ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# అనకాపల్లి గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో 3500 వినాయకుని మట్టివిగ్రహాలు పంపిణీ





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని అనకాపల్లి గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో 3500 వినాయకుని మట్టి విగ్రహాలను వినాయక చవితి వ్రతకథపుస్తకాలను, తులసి ,మారేడు,ఉసిరి మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ సమీపంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి మోహన్రావు ప్రముఖ వ్యాపారవేత్త శ్రీన్ రెడ్డి వర్తకులు కర్రి సన్యాసినాయుడు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుని పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రీన్ క్లబ్ ప్రకృతి పచ్చదనంతో ఎప్పుడూ కళకళలాడుతూ ఉండాలనే ఒక లక్ష్యంతో స్థాపించిన నాటినుండి వేలాదిగా మొక్కలను ప్రజలకు పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారని ఇది ఎంతైనా అభినందనీయమని అన్నారు. గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకుడు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ మాట్లాడుతూ పదితరాలు పచ్చదనంగా ఉండేలా ప్రతి ఒక్కరు మొక్కలను ఒక ఉద్యమంలా నాటాలని కోరారు. కార్యక్రమంలో స్కాట్ ప్రతినిధి కొణతాల రత్నకుమారి గ్రీన్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పెంటకోట ఉమామహేశ్వరరావు, యల్లపు సూర్య అప్పారావు, బీరా వినోద్ కుమార్, కాండ్రేగులసత్యనారాయణ శేషు బాబు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఆంక్షలు ఎత్తేయాలంటు బిజెపి నిరసన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** హిందువులు తొలి పండగ అయిన వినాయక చవితిని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటారని అలాంటి పండగపై ప్రభుత్వం ఆంక్షలు విధించడం సరికాదని బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకులు పిలుపుమేరకు అనకాపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి డిప్యూటీ తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. పోలీస్ శాఖ నుంచి వినాయక చవితి వేడుకలకు ఆంక్షలు విధిస్తూ ఆదేశాల ఇవ్వడం దారుణంగా చెప్పారు. ఇలాంటి వికృతి చేష్టలు రాష్ట్రంలో ఎప్పుడూ లేవని హిందువులను అవమానించడమే దీని ఉద్దేశం గా పేర్కొన్నారు. పండగలకు పందిళ్లకు పన్నులు విధించడంపై మండిపడ్డారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పరమేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ రామకృష్ణ, ఎస్సీ సెల్ కార్యదర్శి కొండబాబు మాస్టారు, కార్యదర్శి ఉడా రమేష్, మండల అధ్యక్షులు తాతారావు, రాజు ,స్వరూప్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు సక్రమంగా నిర్వహించాలి

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** బి. జె. పి. భీమిలి అర్బన్ మండల అధ్యక్షురాలు శ్రీమతి కంటుభుక్త సునీత అద్వర్యంలో బిజెపి భీమిలి నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు ముఖ్య అతిథి గా సోమవారం భీమిలి ఆర్. డి. ఓ. కి వినాయకచవితి ఉత్స వాల నిర్వాహణలో ఆంక్షల పేరుతో రాష్ట్ర ప్రభుత్వ వేధింపు వైఖరిని నిరసిస్తూ వినతి పత్రం అందజేయడం జరిగింది. హిందువులు అత్యంత ప్రీతి పాత్రంగా భక్తి శ్రద్ధతో జరుపుకునే శ్రీ వినాయకచవితి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులకు, నిబంధనల పేరుతో, రాష్ట్ర పోలీస్ శాఖ డీజీపీ ఆదేశాల ప్రకారం పోలీసు యంత్రాంగం కఠిన ఆంక్షలు విధించింది.

ఈ విధమైన ఆంక్షల వల్ల అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం పల్లెలు, పట్టణంలో చలువ పందిళ్ళు వేసి వినాయకచవితి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులకు నిబంధనల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ ద్వారా వేధించడాన్ని భారతీయ జనతా పార్టీ భీమిలి అర్బన్, రూరల్ మండలాల తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము. చలువ పందిళ్ళు, మండపాలలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవడానికి, మైకు పెట్టుకునే అనుమతి పోలీస్ శాఖ ద్వారా తప్ప మిగిలిన ఇతర అనుమతులను ఏ పరిస్థితిలోనూ పోలీస్ శాఖ డిమాండ్ చేయకుండా, పండుగను స్వేచ్ఛగా జరుపుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాము. హిందువుల పండుగల ఉత్సవాలకు మాత్రమే కఠినమైన నియమ నిబంధనలను విధించడం ఏమాత్రం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం హిందూ వ్యతిరేక ప్రభుత్వంగా హిందూ పండుగల ఉత్సవాలను



నిర్వీర్యంచేసే కుట్రలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని ఆర్.డి.ఒ. కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భీమిలి మండల ప్రధాన కార్యదర్శి బడే విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు చెన్నా రాము, కార్యదర్శి తీగల ప్రభాకర రావు, భీమిలి రూరల్ మండల ఎస్ సి మోర్చా అధ్యక్షుడు రేఖ కరుణారావు లు పాల్గొన్నారు.

# హరికథా భాగవతారిని భారతిని సత్కరించిన అనకాపల్లి ఎంపీ సత్యవతి దంపతులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో శ్రావణ మాసం నెల రోజులు పాటు హరికథ గానం చేసిన హరికథ భాగవతారిని ఎస్ భారతిని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ డివి సత్యవతి డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు ఘనంగా సత్కరించారు . హరికథా కథకులు భారతి మహాభారతం తదితర పురాణ గాథలను భక్తుల హృదయాలను రంజింప చేసే విధంగా గానం చేశారు. ముందుగా ఎంపీ దంపతులు శ్రీ గౌరీ పరమేశ్వరిఅమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు. బొడ్డేడసన్యాసినాయుడు.కార్యదర్శి .బుద్ధ రమణాజీ. కోశాధికారి ..కర్రి శివసూర్యనారాయణ, ఏ.ఎల్. నరసింహారావు .పెంటకోట ఉమామహేశ్వర రావు, పెంటకోట సుబ్రమణ్యం, పెంటకోట బాలకృష్ణ అధిక సంఖ్యలో భక్తులు ఆలయ ప్రధాన అర్చకులు . అంపోలు గోపాల కృష్ణ శర్మ .. సూర్య నారాయణ శాస్త్రి .. శేషు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ శతజయంతోత్సవాలు ప్రారంభం సందర్భంగా భారీ బైక్ ర్యాలీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలకు ఆదివారం అనకాపల్లి తెలుగుదేశం పార్టీ శ్రీకారం కార్యక్రమంలో భాగంగాఅనకాపల్లి పార్లమెంట్ కార్యాలయం లో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ శాసనమండలి సభ్యులు పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పూలమాల వేసి ఎన్టీఆర్ కి జోహార్లు అర్పించారు. భారీ స్థాయిలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ కు జై జైలు పలకడంతో కార్యాలయం ప్రాంగణం మారుమోగింది. పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోట్ని బాలాజీ మాడుగుల నియోజవర్గ ఇన్చార్జ్ పి వి జి కుమార్ ఇరువురు కలిసి జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. అంతకుముందు మీడియాతో నాగ జగదీష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు జన్మించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి నెల 28వ తేదీన రామారావు గారి పేరుతో వ్యాసరచన, ఎన్టీఆర్ ఫోటోతో డ్రాయింగ్ పోటీలు, ఎన్టీఆర్ జీవిత చరిత్ర డిబేట్, నాటక పోటీలు, పాటల పోటీలు, మహిళలకు ఆటల పోటీలు, రక్తదాన శిబిరం, మెడికల్ క్యాంప్, అన్నదానం, నాటక పోటీలు 2023 మే 28న పార్లమెంట్లో అన్ని నియోజకవర్గాలలో శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని నాగ జగదీష్ తెలిపారు కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు, ఉగ్గిన రమణమూర్తి ,గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి సిద్ది రెడ్డి శ్రీనివాసరావు నడిపెల్లి గణేష్ సురే షేక్



బాబర్ కడిమిశెట్టి నరసింహారావు బోన్ గణేష్ డాక్టర్ నారాయణరావు కోట్ని రామకృష్ణ కుప్పిలి జగన్ పొలిమేర నాయుడు బొడ్డెడ మురళి మల్ల గణేష్ దొడ్డి జగదీశ్వరరావు విల్లూరి రవణబాబు కర్రి మల్లేశ్వరరావుఒమ్మి సత్యనారాయణ దూలం ప్రసాద్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ గుప్తా నూకేశ్వర్ రావు బాలకృష్ణ ఫాన్స్ పట్నాల నరసింహారావు ముప్పిడి మహేష్ దాడి కోటి పెంటకోట త్రినాధ సూరిశెట్టి బలరాం నిరంజన్ కుమార్ వేగి వెంకటరావు పూడి త్రినాధ గుడాల సత్యనారాయణ ఉండా సాయితదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేశంలో ఎన్ని భాషలు వాడుకలో ఉన్న తెలుగు భాష తియ్యదనం కలిగిన భాష అని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున అన్నారు. సోమవారం ఉదయం స్థానిక ఉడా చిల్డ్రన్ థియేటర్ లో తెలుగు భాషా దినోత్సవం రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఏ మల్లిఖార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు భాష తీయ్యదనాన్ని సామాన్యునికి చేరేలా కృషి చేసిన మహోన్నత వ్యక్తి గిడుగు రామమూర్తి పంతులుగారన్నారు. తెలుగు భాష సంస్కర్తల్లో అగ్రగణ్యులుగా నిలిచిన వ్యక్తి గిడుగు రామ్మూర్తి పంతులు అన్నారు. పాఠశాలల్లో, విద్యాలయాల్లో చదువుకునే విద్యార్థులకు 5 నిమిషాల పాటు ఇంగ్లీషు పదాలు ఉపయోగించకుండా మాట్లాడటం, వ్రాయడం వంటి కాంపిటీషన్స్ నిర్వహించాలన్నారు. ప్రజలు సందర్శించే ప్రదేశాల్లో తెలుగు లో హోర్డింగులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు భాష అమలు జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

తెలుగు అధికార భాష సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ గ్రాంధిక భాష నుండి సంకెళ్ళు విడిపించి తెలుగు భాష సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వాడుకలోకి తీసుకురావడానికి కృషి చేసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులు అన్నారు. ఆయన జయంతి రోజున తెలుగు భాష దినోత్సవం జరుపుకోవడం గర్వకారణం అన్నారు.

భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశంలో హిందీ తర్వాత తెలుగు భాష చరిత్ర కలిగిన భాష అని అన్నారు. ఎంతో మంది కవులు, కళాకారులు తెలుగు భాష అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఇతర భాషలు ఎన్ని నేర్చుకున్నా, తెలుగు భాష కమనీయ తియ్యదనం మర్చిపోకూడదన్నారు.

గిడుగు రామ్మూర్తి పంతులుముని మనుమడు గిడుగు నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రాంధిక భాష లో విద్యనభ్యసించినచో సామాన్య ప్రజలకు అర్థం కాదని, పామరులకు సైతం అర్థమయ్యే రీతిలో వాడుకలోకి తెలుగు భాష తీసుకు రావడానికి గిడుగు - పిడుగై సఫలీకృతం కాగలిగారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు ఉన్నంత కాలం తెలుగు భాష ఉంటుందని తెలిపారు.

అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం గిడుగు రామ్మూర్తి పంతులు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు . చివరగా రాష్ట్ర స్థాయి లో తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసిన 44 మంది మహనీయులను సత్కరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

ఈ కార్యక్రమంలో ఎ యూ వైస్ ఛాన్సలర్ ప్రసాదరావు, ఉడా చైర్ పర్సన్ అక్కరమాని విజయ నిర్మల, జెడ్పీ చైర్ పర్సన్ జె.సుభద్ర , ఎమ్ ఎల్ సి వరుదు కళ్యాణి, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు కెకె రాజు, చొక్కాకుల లక్ష్మి, మధుసూదనరావు, వంగపండు ఉష, కల్చరల్ డైరెక్టర్ మల్లికార్జున రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను వేగంగా పరిష్కరించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమం లో వచ్చిన ఫిర్యాదులు దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియమిత కాలం కన్నా ముందుగానే జవాబులు అర్జీ దారులకు తెలియజేయాలన్నారు. పరిష్కారం కాని వాటికి ఎందువలన పరిష్కారం కాలేదో తెలియజేయాలన్నారు. స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ పి వెంకట రమణ జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



దివ్యాంగుల దరఖాస్తులను స్వయంగా వారి వద్దకు వెళ్లి అధికారులు స్వీకరించారు. ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు.

# జె.కె. హైస్కూల్ లో తెలుగు భాషా దినోత్సవం



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జె.కె.హైస్కూల్ లో తెలుగు భాషా దినోత్సవమును ఘనంగా జరుపుకున్నారు .

ఈ సందర్భంగా జె. కె. హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.వి.జయకుమార్ తెలుగు నేర్చుకోవలసిన ఆవశ్యకతను వివరిస్తూ , మన కన్న తల్లి దండ్రులకు అమ్మ , నాన్న అనే పిలుపులో అనురాగం ఉంటుందని , మాతృ భాషను తల్లి భాష తో పోల్చుటలో గల తియ్యదనం మరి ఎందులో కానరాదని , మనదేశ చరిత్ర , సంస్కృతి , సాంప్రదాయ తెలుసు కోవడంలో మాతృబాష ద్వారానే బాగా అర్థమవుతుంద ని తెలిపారు . కన్న తల్లిని , మాతృబాషను , దేశాన్ని గౌరవించుట మన ధర్మమని ,దీనివలన మనలో నైతిక విలువలు , పెద్దలు , గురువులు , దైవము నందు గౌరవం , భక్తి పెంపొందునని తెలిపారు . కావున మాతృబాష ను ప్రేమించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు పద్యములు , సామెతలు , పొడుపు కథలు అలరించారు. 9వ తరగతి విద్యార్థులు తేనె కన్న తియ్యనైనా భాష నా తెలుగు భాష అనే పాట మానస , జ్యోతి , రాజేశ్వరి , నిహార్ , వినయ్ బృందం ఆల పించారు.తెలుగు ప్రాముఖ్యతను 8 వ తరగతి విద్యార్థులు పద్య రూపంలో గీతిక , స్నేహ , రూపా శ్రీ , లావణ్య , నాగమణి ఆలపించారు.5వ తరగతి లోపు పిల్లలు పద్యములతో అందరినీ ఆకర్షించారు.

ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు కె. లక్ష్మణ్ , జ్యోతి , కె.అనిల్ కుమార్, ఎ. సత్యశ్రీ, ఎస్. కృష్ణకుమారి , ఎస్ . పద్మ , టి. సాయికుమార్ , పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ప్రిన్సిపాల్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని మెదటి సంవత్సరం రెండవ సెమిష్టర్ పరీక్ష కేంద్రాలను ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు సోమవారం ఉదయం పరిశీలించారు. ఇంజనీరింగ్ మెదటి సంవత్సరం రెండవ సెమిష్టర్ పరీక్షలు ఈ రోజు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 5వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పటిష్టంగా నిర్వహించారు. సెప్టెంబర్ 12 నుంచి ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయి.

# స్వచ్ఛందంగా సేవ చేస్తున్న ఎన్ఆర్ఐ మోహన్ సుధీర్ పట్టా సేవలు అభినందనీయం



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మండలం అడ్డాపుశీల గ్రామంలో గల బందలుప్పి పీహెచ్సి పరిధిలోని ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఎన్అర్ఐ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొని ఆయన చేతులు మీదుగా వైద్య శిబిరంలో పాటు ఎన్అర్ఐ అందచేసిన వైద్య ఉపకరణాలను ప్రారంభం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ఆర్ఐ మోహన్ సుధీర్ పట్టా ఊరు కానీ ఊరు అయినప్పటికీ మన అడ్డాపుశీల గ్రామంపైన గల అభిమానంతో గ్రామంలో ప్రజలకు అవసరమైన అత్యవసర సేవలకు, మౌలిక సదుపాయాల కల్పన కొరకు ఇప్పటి వరకు సుమారుగా 2 కోట్ల రూపాయలు స్వచ్ఛందంగా సమకూర్చి కర్చు చేయడం చాలా అభినందనీయం అని తెలిపారు.అలానే మన గ్రామం ఆరోగ్య కేంద్రం స్లాబ్ మరమ్మత్తులు చేయడం, కేంద్రానికి రంగులు వేయించడం, వైద్య ఉపకరణాలు సమకూర్చడం, అంగన్ వాడీ కేంద్రానికి కుర్చీలు, బెంచీలు, రెండు బాత్రూంలు నిర్మాణం చేపట్టడంతో పాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుకు అవసరం అయిన మందులు సమకూర్చి గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, గ్రామ అభివృద్ధి అతను చేయుచున్న ఇన్ని కార్యక్రమాలు నిజంగా చాలా గొప్ప విషయం అని కొనియాడారు.

ఇన్ని కార్యక్రమాలు గ్రామానికి చెందిన అక్కెన సుందర నాయుడు సహకారంతో గ్రామ సర్పంచ్ అర్ పొలమ్మ, ఎంపీటీసీ సభ్యులు ఎస్ కృష్ణ, ఇతర గ్రామ పెద్దల సహకారంతో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు అని తెలిపారు. కావున గ్రామ ప్రజలు అంతా కూడా ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉచిత పరీక్షలు చేసుకుని ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో అవసరం అయిన మందులు వాడుకొని ఆరోగ్యం కాపాడుకోవాలి అని పిలుపుఇచ్చారు. ఈ శిబిరంలో ఎమ్మెల్యే కూడా రక్త పోటు, సుగర్ పరీక్షలు స్వయానా చేసుకుని వైద్యుల సూచనలను తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు కార్యాలయం లో ఆగస్టు 29న జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపిఎస్ "స్పందన" కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, వారి సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో తక్షణమే చర్యలు చేపట్టాలని ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి 9 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించి, వారం రోజుల్లోగా ఫిర్యాదు దారుల సమస్యలను పరిష్కరించి, జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదికలు పంపాలని అధికారులను జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఓ.దిలీప్ కిరణ్, ఎస్బి సిఐ ఎన్.శ్రీనివాస రావు, ఎస్ఐ దినకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జివిఎంసిలో "స్పందన" కార్యక్రమం నిర్వహణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "స్పందన" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఉదయం 11.00 గంటల నుండి నిర్వహించారు.

**"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 71 ఫిర్యాదులు:**

"స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 1, రెండవ జోనుకు 5, మూడవ జోనుకు 13, నాలుగవ జోనుకు 9, అయిదవ జోనుకు 12, ఆరవ జోనుకు 11, ఏడవ జోనుకు 1, ఎనిమిదవ జోనుకు 8, మెయిన్ ఆఫీసునకు 11, మొత్తము 71 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా విభాగానికి 7, రెవెన్యూ కు 7, ప్రజారోగ్యానికి 5, టౌన్ ప్లానింగ్ కు 36, ఇంజనీరింగ్ కు 8, యుసిడికి 7, ఎడ్యుకేషన్ కు 1 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎస్ ఎస్ వర్మ, వి సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, సిఎంఒహెచ్ డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జెడి(అమృత్) విజయ భారతి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, సిసిపి సురేష్, డిసి(రెవెన్యూ) ఫణిరాం, ఎడి(హార్టికల్చర్) ఎం దామోదర రావు, డిపిఒ చంద్రిక, ఎఫ్ఎ %డ% ఎఒ మల్లికాంబ, డిఇఓ శ్రీనివాస రావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, పర్యవేక్షక ఇంజనీర్లు గోవింద రావు, వేణుగోపాల్, శ్యాంసన్ రాజు, రాంమోహన్, వినయ్ కుమార్, టౌన్ ప్లానింగ్ డిసిపిలు, ఎసిపిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే టిక్కెట్ల దళారులపై చర్యలు

సికింద్రాబాద్, (విశాఖ సమాచారమ్): 1.3 బిలియన్ల జనాభా గల భారత దేశంలో ప్రయాణికుల రవాణాలో విశేష సేవలందిస్తున్న భారతీయ రైల్వేలో సీట్లు మరియు బెర్తుల కోసం భారీ డిమాండ్ ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ రైల్వే సామర్థ్యం పెంచినా డిమాండ్ అంతరం పెరుగుతూనే ఉంది. ఈ డిమాండ్ దళారులకు అవకాశంగా ఉండడంతో వారు వివిధ మార్గాలలో సీట్లను రిజర్వుచేసి వాటిని అక్రమ పద్ధతులలో విక్రయిస్తున్నారు. ఆన్లైన్లో చట్టవిరుద్ధమైన సాఫ్ట్వేర్ను ఉపయోగిస్తూ ధృవీకరించిన రైల్వే రిజర్వేషన్లను పొందుతుండడంతో అవసరమైన సామాన్యులకు ఇబ్బందికరగంగా మారుతోంది. దీన్ని అరికట్టడానికి ఇందులో భాగస్వాములయిన దళారులకు (రైల్వే టికెట్ల లావాదేవీల వ్యాపారాన్ని అనధికారికంగా కొనసాగిస్తున్నవారు) వ్యతిరేకంగా ఆర్పిఎఫ్ వినూత్న పద్ధతులలో పలు చర్యలు తీసుకుంటూ "ఆపరేషన్ ఉపలబ్ద్" పేరిట ఒక మిషన్ కార్యక్రమాన్ని చేపట్టింది.

ఇటీవల హ్యూమన్ ఇంటెలిజెన్స్ అందించిన పిన్పాయింటెడ్ డిజిటల్ ఆధారంగా, రైల్వే టికెట్లను పెద్దమొత్తంలో బుక్చేయడానికి అక్రమ సాఫ్ట్వేర్ అంటే కోవిడ్%--%19 ఉపయోగిస్తున్న రాజ్కోట్కు చెందిన మన్నన్ వాఘేలా (ట్రావెల్ ఏజెంటు)ని పట్టుకోవడంలో ఆర్పిఎఫ్ విజయం సాధించింది. అంతేకాక, వాఘేలా అందించిన సమాచారం మేరకు 17.07.2022 తేదీన ముంబాయిలో కన్హయ్య గిరి (అక్రమ సాఫ్ట్వేర్ కోవిడ్%--%ఎక్స్, ఎఎన్ఎమ్ఎస్బ్యాక్, బ్లాక్ టైగర్ మొదల్కెనవాటి సూపర్ సెల్లర్) అనే మరో వ్యక్తిని అరెస్టు చేశారు. విచారణ సమయంలో గిరి ఇతర సంబంధీకుల పేర్లను వెల్లడిరచాడు మరియు వాటి ఆధారంగా 20.07.2022 తేదీన వ్యాపికి చెందిన అడ్మిన్ / డెవలపర్ అభిషేక్ శర్మను అరెస్టు చేయడం జరిగింది. చట్టవిరుద్ధమైన ఈ అన్ని సాఫ్ట్వేర్లకు అడ్మిన్గా ఉన్నానని అభిషేక్ శర్మ అంగీకరించాడు. అరెస్టయిన నిందితులు అందించిన వివరాల ఆధారంగా ముంబాయి, వల్సాద్ (గుజరాత్), సుల్తాన్పూర్ (యూపీ)లలోని అమన్ కుమార్ శర్మ, వీరేంద్ర గుప్తా మరియు అభిషేక్ తివారీ అనే మరో ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న మరికొంత మంది అనుమానితుల కోసం ఆర్పిఎఫ్ గాలిస్తోంది.

ఈ నిందితులు ఐఆర్సిటిసి యొక్క నకిలీ వర్చువల్ నెంబర్లు మరియు నకిలీ వినియోగదారు ఐడీలను అందించడంతో పాటు సోషల్ మీడియా అంటే టెలిగ్రామ్, వాట్సాప్ మొదల్కెన వాటిని ఉపయోగించి ఈ చట్టవిరుద్ధ సాఫ్ట్వేర్ను అభివృద్ధి పరిచి టికెట్ల విక్రయాలను జరిపారు. ప్రతి ఐపి చిరునామాకు పరిమిత సంఖ్యలో టికెట్లను పొందేందుకు వినియోగదారులపై విధించిన పరిమితిని అధిగమించడానికి నకిలీ ఐపి చిరునామాలను సృష్టించడానికి వివిధ సాఫ్ట్వేర్లను వీరు కలిగున్నారు. వారు ఐఆర్సిటిసి నకిలీ వినియోగదారు ఐడీలను సృష్టించడానికి ఓటిపి ధృవీకకరణ కోసం ఉపయోగించే నెంబర్లును మరియు డిస్పోజబుల్ ఈ-మెయిల్స్ను కూడా వాడారు.

ఈ కేసులో నిందితులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో భాగంగా ప్రయాణించని రూ.43,42,750 విలువ 1688 టికట్లను స్వాధీనం చేసుకున్నారు. అంతకుముందు వారు 28.14 కోట్ల విలువైన టికెట్లను సేకరించి విక్రయించారు మరియు ఇందుకు భారీగా కమిషన్ పొందారు. ఇది నల్లధనం కూడబెట్టడంతోపాటు ఇతర అక్రమ కార్యకలాపాలకు ఉపయోగించబడుతుంది.

నిందితులు వెల్లడిరచిన ఆధారాలను పరిగణలోకి తీసుకొని లోపాలను అధిగమించడానికి మరియు అటువంటి కార్యకలాపాలను నివారించడానికి ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక బృందం తీసుకోవాల్సిన తగు చర్యలను పరిశీలిస్తోంది. ఇటువంటి ఆపరేషన్ భవిష్యత్తులో ఇక మీదట కూడా కొనసాగుతుంది.

# టారిఫ్‌లో ఎలాంటి మార్పులు లేవు

## దుష్పచారాన్ని నమ్మవద్దన్న విద్యుత్ శాఖ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం, ఆగష్టు 28: చవితి ఉత్సవాల పందిళ్ళకు విద్యుత్ ఖర్చులు పెరిగాయాంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, భక్తులకు, నిర్వాహకులకు విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ తూర్పు,దక్షిణ,మధ్య ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థల సీఎండీలు కే సంతోషరావు, జే పద్మాజనార్ధనరెడ్డి ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక మండపాలకు తాత్కాలిక విద్యుత్ టారిఫ్ ను పెంచలేదని, పైగా గతంలో 250 వాట్స్ కి కూడా రూ.1000 తీసుకునేవారని, కానీ ఇప్పుడు రూ.750 గా నిర్ణయించామన్నారు.

**అప్పట్నుంచీ అవే చార్జీలు:** రాష్ట్రవ్యాప్తంగా వినాయక మండపాలకు 2014 నుంచి అమలులో ఉన్న టారిఫ్ ప్రకారం 500 వాట్స్ కి రూ.1000, 1000 వాట్స్ కి రూ.2250, 1500 వాట్స్ కి రూ.3,000, 2000 వాట్స్ కి రూ.3,750, 2500 వాట్స్ కి రూ.4,550, 3000 వాట్స్ కి రూ.5,250, 3,500 వాట్స్ కి రూ.6,000, 4000 వాట్స్ కి రూ.6,750, 5000 వాట్స్ కి రూ.8,250, 6000 వాట్స్ కి రూ.9750, 10000 వాట్స్ కి రూ.15750 చొప్పున చెల్లించి తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లను తీసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ నిబంధనల మేరకు ఈ కనెక్షన్ల ద్వారా పది రోజులపాటు విద్యుత్తును వినియోగించుకోవచ్చని సీఎండీలు తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బంది మండపాల వద్ద అందుబాటులో ఉంటారని, ఏ ఇబ్బంది కలిగినా టోల్ ఫ్రీ నెంబర్ 1912కు ఫోన్ చేయాలని వారు కోరారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.